


19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

మంగళవారం 16 డిసెంబర్ 2025 పేజీలు 11


## డివిజన్‌ల విభజనలో
# గందరగోళం ఎందుకు?

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి
- 40 వేల జనాభా ఉన్న మల్కాజిగిరి డివిజన్ ను మూడు ముక్కలు చేశారు
- 55 వేల జనాభా ఉన్న మౌలాలి, ఆనంద్ బాగ్ డివిజన్‌లను ఎందుకు విభజించలేదు.. ?



మల్కాజిగిరి,మేజర్ న్యూస్ : జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజన మల్కాజిగిరి నియోజకవర్గంలో పక్షపాతం చూపకుండా సక్రమంగా చేయాలని స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. సోమవారం ఆయన, మల్కాజిగిరి నియోజక వర్గానికి చెందిన బీఆర్ఎస్ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, బిఆర్ఎస్ నాయకులతో వెళ్లి జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, సీసీపీ శ్రీనివాస్ లను కలిశారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గంలో డిలిమిటేషన్ పై తమకున్న అభ్యంతరాలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కేవలం 40 వేల జనాభా ఉన్న మల్కాజిగిరి డివిజన్ ను మూడు ముక్కలు చేశారని, 55 వేలకు పై చిలుకు జనాభా ఉన్న మౌలాలి, ఆనంద్ బాగ్ డివిజన్ లను ఎందుకు విభజించ లేదని ప్రశ్నించారు. డిలిమిటేషన్ ప్రక్రియలో ప్రజల అభిప్రా యాలు, భౌగోళిక పరిస్థితులు, జనాభా సాంద్రతలను పరిగ ణనలోకి తీసుకొని న్యాయసమ్మతమైన మార్పులు చేయా లని ఎమ్మెల్యే కోరారు. సర్కిళ్లు, డివిజన్ల వారీగా ప్రజలకు

మిగతా 2లో

## డిసెంబర్ 20లోగా ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోండి

### గడువు దాటితే పెనాల్టీ తప్పదు - జీహెచ్ఎంసీ విజ్ఞప్తి




హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): గ్రేటర్ హైదరాబాద్ పరిధి లోని వ్యాపార సంస్థల నిర్వాహకులు 2026 సంవత్సరానికి సంబంధించిన ట్రేడ్ లైసెన్సులను డిసెంబర్ 20, 2025 లోపు రెన్యువల్ చేసుకోవాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సూచించింది. ఈ మేరకు సోమవారం అధికారులు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. నిర్ణీత గడువులోగా రెన్యువల్ ప్రక్రియ పూర్తి చేస్తే ఎటువంటి అపరాధ రుసుము (పెనాల్టీ) ఉండదని అధికారులు స్పష్టం చేశారు. గడువు దాటిన తర్వాత చేసే రెన్యువల్స్‌పై జీహెచ్ఎంసీ విధించే పెనాల్టీ వివరాలు కింది విధంగా ఉన్నాయి: డిసెంబర్ 20, 2025 వరకు: ఎటువంటి పెనాల్టీ ఉండదు. డిసెంబర్ 21, 2025 నుంచి ఫిబ్రవరి 19, 2026 వరకు: 25% పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుంది. ఫిబ్రవరి 20, 2026 ఆ తర్వాత: 50% పెనాల్టీ విధిస్తారు. పెనాల్టీ లేకుండా రెన్యువల్ చేసుకునేందుకు గడువు సమీపిస్తున్న నేపథ్యంలో.. చివరి నిమిషంలో రద్దీని, అదనపు జరిమానాల భారాన్ని తప్పించుకోవడానికి వ్యాపారులు ముందుగానే తమ లైసెన్సులను రెన్యువల్ చేసుకోవాలని జీహెచ్ఎంసీ విజ్ఞప్తి చేసింది.

## సంగీతానికి స్వర్ణయుగం తెచ్చిన
# ఘంటసాల, బాలు

- బాలు విగ్రహం నిత్య చిహ్నం
- బాలు విగ్రహావిష్కరణలో భారత పూర్వ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు
- రవీంద్రభారతిలో ఘనంగా ఎస్పీ బాలు విగ్రహావిష్కరణ



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 15 : తెలుగు సినిమా సంగీతానికి ఘంటసాల, బాలు ద్వయం స్వర్ణయుగం తెచ్చారని, తెలుగు పాటను సుసంపన్నం చేసి తెలుగు వారి హృదయంలో సింహాసనం వేసి పాటకు పట్టాభిషేకం చేశారని భారత పూర్వ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు అన్నారు. కళాత్మక ఆత్మకు అభిమానుల ప్రేమకు బాలు విగ్రహం నిత్య చిహ్నం అని ఆయన అభివర్ణించారు. సోమవారం తెలంగాణ ప్రభుత్వ సాంస్కృతిక శాఖ, ది మ్యూజిక్ గ్రూప్ కల్చరల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రాంగణంలో గాన గంధర్వుడు పద్మవిభూషణ్ దివంగత డాక్టర్ ఎస్.పి.బాల సుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణ కనుల పండువగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం. వెంకయ్య నాయుడు, పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ, తెలంగాణ ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొని ఎస్పి బాలు కాంశ్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. భాషను గౌరవించుకోవాలి, తెలుగు వారిని గౌరవించుకోవాలి, టిజి, ఏపీ అని, ఎస్పీ అని కాకుండా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, బాల సుబ్రహ్మణ్యం అని పూర్తిగా పిలవడం అలవాటు చేసుకోవాలని ఎం.వెంకయ్య నాయుడు పిలుపునిచ్చారు. పరిపూర్ణ వ్యక్తిత్వం కలగలసిన ప్రతిభామూర్తి, సంస్కారవంతుడు, స్నేహశీలి, నిత్య కృషీవలుడు బాలసుబ్రహ్మణ్యం అని, రవీంద్రభారతిలో ఆయన స్థాపించిన ఘంటసాల విగ్రహం పక్కనే వారి విగ్రహం పెట్టడం సముచితంగా ఉందన్నారు. బాలసుబ్రహ్మణ్యం పాట ప్రేమ ఎవ్వరిని వదలదని, ఆయన సంస్కారం ఆదర్శం, స్వర సౌర్వభౌమత్వానికి నిలువుటెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. నవ, యువ తరానికి రేపటి తరానికి గుర్తు చేయడం కోసమే ఆయన విగ్రహం ఏర్పాటు అని వెంకయ్య నాయుడు తెలిపారు. తెలుగు పాటను తెలుగు భాషను సంస్కృతి

మిగతా 2లో



## డివిజన్‌ల విభజనలో
# గందరగోళం ఎందుకు?

**మొదటి పేజీ తరువాయి :**
అభ్యంతరకరంగా ఉన్న అంశాలను, ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న మార్పులను కమిషనర్ కి వివరించారు. మల్కాజిగిరి సర్కిల్ లోని నేరేడ్ మెట్ డివిజన్ పేరును "డిఫెన్స్ కాలనీ డివిజన్"గా మార్చడంపై పునఃపరిశీలన చేయాలని కోరా రు. వినాయక్ నగర్ డివిజన్‌ను "కాకతీయ నగర్ డివిజన్"గా, సఫిల్ గూడ డివిజన్‌ను "వినాయక్ నగర్ డివిజన్"గా పేరు మార్పు చేయాలని సూచించారు.మౌలాలి డివిజన్‌ను రెండు డివిజన్లుగా విభజించి, సంతోష్ నగర్, దీనదయాళ్ నగర్, డీ జంక్షన్, గీతానగర్, వెంకటేశ్వర నగర్ ఎక్స్‌టెన్షన్, ఆర్కేజీ కాలనీ, శారదా దేవి హాస్పిటల్ లేన్ ప్రాంతాలను కలుపుకొని నూతన డివిజన్ ఏర్పాటు చేయా లని కోరారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్‌ను పాలనా సౌల భ్యం దృష్ట్యా రెండు డివిజన్లుగా విభజించాలన్నారు. మల్కా జిగిరి డివిజన్ లోని బలరాంనగర్ డివిజన్‌కు "నేరేడ్మెట్ డివిజన్"గా పేరు మార్చాలని సూచించారు. మీర్జాల్‌గూడ డివిజన్ పరిధిలో రైల్వే ట్రాక్‌కు ఇరువైపులా ఉన్న కాలనీలు ఒకే డివిజన్‌లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, అల్వాల్ డివిజన్‌ను "టెంపుల్ అల్వాల్"గా మార్చడాన్ని ఉపసంహరించి, యథావిధిగా "అల్వాల్"గానే కొనసాగించాలని కోరారు. అలాగే అల్వాల్ డివిజన్‌కు చెందిన రీట్రీట్ కాలనీ, బీహెచ్‌ఈఎల్ కాలనీ, తిరుమల ఎంక్లే వ్, వెంకట్ రమణ కాలనీ, చంద్రపురం కాలనీలు అల్వాల్ డివిజన్‌లోనే కొనసాగించే విధంగా చూడాలన్నారు. వెంకటా పురం డివిజన్ లోని ఆర్టీసీ కాలనీ, బోరాహ కమ్యూనిటీ, లోటస్ పాండ్ కాలనీ, సాయి నగర్ కాలనీ, ఆర్ఫన్ మసీదు



ప్రాంతాలను కూకట్‌పల్లి నియోజకవర్గంలోని హస్మత్‌పేట్ డివిజన్‌లో కలపడం వల్ల స్థానిక ప్రజలకు పాలనాపరమైన సమస్యలు ఏర్పడతాయని తెలిపారు. ఇకనైనా ఈ అంశా లపై అధికారులు సానుకూలంగా స్పందించి, పూర్వ పరిశీలన చేసి తగిన నిర్ణయాలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, మేకల సునీత రాముయాదవ్, మాజీ కార్పోరేటర్ లు ఆకుల నర్సింగ్ రావు, జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు మేకల రాముయాదవ్, అమీనుద్దీన్, జేఏసీ వెంకన్న, వంశీ ముదిరాజ్, చిన్నయాదవ్, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, హేమంత్ పటేల్, గౌలీకర్ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజనపై మేయర్,కమిషనర్‌లకు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ,కార్పొరేటర్లు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : జిహెచ్ఎంసీ పరిధిలో ఇటీవల ప్రకటించిన డివిజన్ల పునర్విభజన లో నెలకొన్న సమస్యలు, ప్రజల నుండి వచ్చిన అభ్యంతరాలు, పరిష్కరించాల్సిన అంశాలపై మేయర్ గద్వాల్ విజయలక్ష్మి,జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ లను ప్రధాన కార్యాలయంలో ఎమ్మెల్యే గాంధీ కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, దానం నాగేందర్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,దొడ్ల వెంకటేష్ గౌడ్,జగదీశ్వర్ గౌడ్ , నార్నె శ్రీనివాసరావు ,ఉప్పలపాటి శ్రీకాంత్, మంజుల రఘునాథ్ రెడ్డి తదితర కార్పొరేటర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పరిపాలనా సౌలభ్యం మరియు ప్రజలకు మెరుగైన సేవలందించాలనే లక్ష్యంతో జిహెచ్ఎంసీ పరిధిలో 300 డివిజన్ల ఏర్పాటు స్వాగతించదగిన నిర్ణయమని పేర్కొన్నారు. ఇది ప్రజలకు సుపరిపాలన అందించడంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.అయితే, కొన్ని డివిజన్లలో నెలకొన్న సమస్యలు, ఇబ్బందులను పరిగణ లోకి తీసుకొని అవసరమైన మార్పులు, చేర్పులు చేయాలని సూచించారు. ప్రజల నుంచి, కాలనీ వాసుల నుంచి వస్తున్న ప్రతి వినతిపత్రాన్ని గమనించి, అందరికీ ఆమోదయోగ్యమైన డివిజన్ల రూపకల్పన చేయాలని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించి తుది నిర్ణయం తీసుకోవాలని అధికారులను కోరారు.





# సంగీతానికి స్వర్ణయుగం తెచ్చిన ఘంటసాల, బాలు

**మొదటి పేజీ తరువాయి :** సంప్రదాయాలను ఎంతో గౌరవించి యువతకు స్ఫూర్తినిచ్చి పాడుతా తీయగా ద్వారా ఎందరో యువ గాయకులను తీర్చిదిద్దిన బాల సుబ్రహ్మణ్యం వ్యక్తిత్వం మహోన్నతమని బాలు సుస్వరాల అక్షయ పాత్ర అని కొనియాడారు. సినీ సంగీత శిఖరాగ్రంలో వున్నా మట్టి పరిమళాన్ని మరచిపోలేని బాలు వ్యక్తిత్వం తనకెంతో ఇష్టమన్నారు. వేకువ జామున ఘంటసాల, బాలు పాటలతోనే తన దైనందిన చర్య ప్రారంభం అవుతుందన్నారు. తనది నెల్లూరు అయినా హైదరాబాద్ లో నివసిస్తున్నా కాబట్టి తాను తెలంగాణ వాడినేనని వెంకయ్య నాయుడు చెప్పుకున్నారు. పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ. తెలుగు సినిమా పాటల గౌరవం బాలు అని అభివర్ణించారు. బాలు పాటలాగే ఆయన మనసు కూడా ప్రేమమయమని కితాబునిచ్చారు. బాలు అజాత శత్రువు అని, ప్రేమ ఆత్మీయతలతో కూడిన బాలు హృదయం తరతరాలకు స్ఫూర్తిదాయకమన్నారు . తెలంగాణ ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. కళాకారులకు ముఖ్యంగా సంగీతానికి భాష ప్రాంత బేధాలు లేనేలేవని, వ్యక్తిత్వ వికాసానికి సంగీతం ఎంతో దోహదం చేస్తుందన్నారు. సినీ సంగీత ప్రపంచంలో రారాజు, పాటల సామ్రాజ్యంలో నెలరాజు బాలుకు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన గౌరవం రవీంద్రభారతిలో విగ్రహం ఏర్పాటన్నారు. కుల మత ప్రాంతం చూడకుండా తెలుగు ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పి వందల మంది గాయకులను తీర్చిదిద్దిన బాలు విగ్రహాన్ని కళల కేంద్రం రవీంద్రభారతిలో, ఆయన నెలకొల్పిన ఘంటసాల విగ్రహం పక్కనే ఏర్పాటు చేయాలనే సంకల్పం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమని, తెలుగు పాటకు ఇచ్చిన గౌరవం అన్నారు. సినీ సంగీత చరిత్రలో చెదరని సంతకం బాలు అన్నారు. హైదరాబాద్ లోనే 38 వేలకు పైగా పాటలు పాడిన రికార్డు బాలు సొంతం అని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. బాలు కుమారుడు ఎస్పీ చరణ్ మాట్లాడుతూ.. రవీంద్రభారతిలో బాలు విగ్రహం ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రభుత్వానికి, ప్రజలకు కన్నీటి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి తెలంగాణ అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు, మల్లు ప్రసాద్, శాంతా బయోటెక్స్ చైర్మన్ పద్మభూషణ్ డాక్టర్ కెఐ వరప్రసాద్ రెడ్డి, రామోజీ గ్రూప్ సిఇవో సి.హెచ్. కిరణ్, ఈటీవీ సిఇవో విజయ బాపినీడు, బాలు భార్య ఎస్పీ సావిత్రి, కుమార్తె ఎస్పీ పల్లవి, చెల్లెలు ఎస్పీ శైలజ, శుభలేఖ సుధాకర్, ఎస్పీ పార్వతి, ఎస్పీ వసంత తదితరులు పాల్గొన్నారు. బాలు ప్రాణ స్నేహితుడు జివి మురళి, విగ్రహ శిల్పి ఉడయార్ రాజకుమార్ లను సత్కరించారు. నటుడు ప్రదీప్, సుమ వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. మ్యూజిక్ గ్రూప్ సంస్థ అధ్యక్షులు అచ్యుత రామరాజు, కార్యదర్శి బి. ఎస్. కృష్ణమూర్తి, వేదుల సుదర్శన్, ధర్మతేజ, సురేఖమూర్తి, రామాచారి సమన్వయం చేశారు. అనంతరం మ్యూజిక్ గ్రూప్ ఆధ్వర్యంలో బాలుకు పాటల నివాళిగా సుస్వరాభిషేకం వీనుల విందుగా జరిగింది. వంద మందికి పైగా సినీ నేపథ్య గాయకులు పాల్గొని బాలు పాటలు ఆలపించారు. సినీ సంగీత దర్శకులు కీరవాణి, మణిశర్మ మాధవపెద్ది సత్యం, కోటి, ఆర్. పి. పట్నాయక్ తదితరులు పాల్గొని పాటలతో బాలుకు ఘన నివాళులు సమర్పించారు.

**IN THE COURT OF THE HON'BLE 1ST ADDL. SENIOR CIVIL JUDGE,MEDCHAL-MALKAJGIRI DIST. AT:: MALKAJGIRI**
O.S.No. 922 OF 2025

Between:
Mr.Tadiparthi John Vijay Kumar, s/o Tadiparthi Geroge, aged about 60 years, occ: private Service, residing at H.No.6-258 Seventhday Adventist High School, Chakradwarabandham, Rajanagaram Mandal & District, VTC, Venkatapuram, Rajanagaram Post East Godavari, Andhra Pradesh- 533 294 ..:Plaintiff

And

ALL CONCERNED & others ..Defendants

To,
All Concerned

Take notice all the concerned to the subject matter that the above plaintiff herein has filed the above suit declaring him that he is having legal right, title and ownership on the suit schedule property mentioned hereunder by virtue of registered will deed executed by Pilli Ramadas on of Late P.Ramaiah. The above case is posted to 19-01-2026 at 10.30 am, for the appearance of all concerned. Hence, any person is concerned to the subject matter are hereby directed to appear before the aforesaid Hon'ble court, failing which the matter will be decided on merits.

SCHEDULE OF PROPERTY

All that premises bearing H.No. 25-30 on Plot No.30 admeasuring 266.66 square yards equivalent to 232.92 square meters in survey Nos.316 & 340 situated at Sri Sai Kishore Housing Colony, Subashnagar Dhoddi (Venkatapuram) Alwal Municipality, Vallabhanagar, R.R. Dt. bounded on: NORTH: Plot No.29 SOUTH: Plot No.31 EAST : 30 feet wide road WEST : Plot No.38

//BY ORDER OF THE COURT//
**M.NAGESWERA RAO** Advocate
H.No.1-1-545/A, 1st floor Flat No.102, Aditi Arcade Gandhinagar, Hyderabad-020
Cell No.9848933509

# జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజనపై అభ్యంతరాలు.. మేయర్, కమిషనర్‌తో కాంగ్రెస్ నేతల భేటీ

- సరిహద్దుల మార్పుపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు
- రేపటి కౌన్సిల్ సమావేశంలో చర్చకు అవకాశం మేయర్ గద్వాల విజయలక్ష్మి
- సభ్యుల అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదిస్తామని వెల్లడి

హైదరాబాద్ మేజర్ న్యూస్, (సిటీ బ్యూరో): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో చేపట్టిన డివిజన్ల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియపై ప్రజాప్రతినిధుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం నగరానికి చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి, కమిషనర్ ఆర్.వి. కర్ణన్‌లను వేర్వేరుగా కలిసి తమ ఆవేదనను వెలిబుచ్చారు.అధికారులకు ఫిర్యాదుల వెల్లువ ఎమ్మెల్యేలు దానం నాగేందర్, అరికెపూడి గాంధీ, ప్రకాష్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌లతో పాటు పలువురు కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు మేయర్, కమిషనర్‌లను కలిసిన వారిలో ఉన్నారు. తమ డివిజన్ల పరిధిలో సరిహద్దుల మార్పు అస్తవ్యస్తంగా ఉందని, క్షేత్రస్థాయి పరిస్థితులను పరిగణనలోకి తీసుకోలేదని వారు అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ మేరకు తమ అభ్యంతరాలతో కూడిన ఫిర్యాదులను అందజేశారు.రేపు ప్రత్యేక జనరల్ బాడీ సమావేశంఈ సందర్భంగా మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ.. డివిజన్ల పునర్విభజనపై సభ్యుల అభిప్రా యాలు, సూచనలు, అభ్యంతరాలను స్వీకరించేందుకు మంగళవారం ప్రత్యేకంగా 'జనరల్ బాడీ మీటింగ్' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మాట్లాడేందుకు కార్పొరేటర్లకు, ఎమ్మెల్యేలకు పూర్తి అవకాశం ఇస్తామని, వారు ఇచ్చే 'ఇన్‌పుట్స్'ను క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదిస్తామని మేయర్ హామీ ఇచ్చారు.ఏ ప్రాతిపదికన విభజించారు?: ఎమ్మెల్యేల ప్రశ్న భేటీ అనంతరం ఎమ్మెల్యేలు మీడియాతో మాట్లాడుతూ.. అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఏ ప్రాతిపదికన డివిజన్ల పునర్విభజన చేశారో చెప్పాలని డిమాండ్



చేశారు. పలుచోట్ల అసంబద్ధంగా ఉన్న డివిజన్ల సరిహద్దులను మ్యాప్‌లో మార్కింగ్ చేసి మరీ వినతి పత్రం అందజేశామని తెలిపారు.హైదరాబాద్ నగరాన్ని 300 డివిజన్లుగా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించి సరిహద్దులను ఖరారు చేస్తూ గెజిట్ నోటిఫికేషన్ కూడా విడుదల చేసింది. అయితే, పాత డివిజన్లతో పోలిస్తే కొత్త వాటి స్వరూపం పూర్తిగా మారిపోవడం, కొన్నిచోట్ల సరిహద్దుల విషయంలో స్పష్టత లేకపోవడంతో జీహెచ్ఎంసీకి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయి.

## ప్రజా సేవకుడు మధుయాష్కి గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రవీణ్ రెడ్డి



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మరియు టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధు యాస్కీ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం ఆయన నివాసంలో సరోర్నగర్ సీఐ సైదీ రెడ్డి , చైతన్యపురి సిఐ సైదులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్ రెడ్డి, దాము మహేందర్, సుధీర్ రెడ్డి, మహేష్ గౌడ్, శ్రీధర్ గౌడ్, వెంకట్ రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న ప్రజా నాయకుడు మధు యాస్కీ గౌడ్ క్రమశిక్షణ, అంకితభావం, ప్రజాసేవతో పార్టీని బలోపేతం చేస్తున్న నాయకుడని అన్నారు. ఆయన నాయకత్వం పార్టీకి మరింత బలం చేకూరుస్తోందని ప్రశంసిస్తూ, ఆయనకు ఆయురారోగ్యాలు మరియు ప్రజాసేవలో మరిన్ని ఉన్నత అవకాశాలు కలగాలని ఆకాంక్షించారు.

## 21 నుంచి ప్రపంచ ధ్యాన దినోత్సవ సంబరాలు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఈనెల 21 నుంచి 30 వరకు ప్రపంచ ధ్యాన దినోత్సవ సంబరాలు జరుపుతున్నామని పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీస్ మూమెంట్ సభ్యులు తెలిపారు. ఈ మేరకు సోమవారం బషీర్బాగ్ ప్రెస్క్లబ్లో పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ మూమెంట్ కార్యక్రమాల చైర్మన్ కె.వి విజయభాస్కర్ సభ్యులు మధుమోహన్, నిర్మలాదేవిలతో కలిసి ఆయన మాట్లాడారు. ప్రపంచ శాంతి కోసం పత్రీజీ ధ్యాన మహాయాగం – 4 ను ప్రముఖ ఆధ్యాత్మిక గురువులచే నిర్వహిస్తున్నామని అన్నారు. ధ్యానంతో జ్ఞానం పొందాలని విజ్ఞప్తి చేశారు. శ్రీ సరస్వతి సభా ప్రాంగణం పత్రీజీ శక్తి కైలాసపురి అన్మాస్పల్లి గ్రామం కర్తాల్ మండలం శ్రీశైలం హైవే రంగారెడ్డి జిల్లా లో ఈ ధ్యానం మహాయాగం నిర్వహిస్తున్నామని అన్నారు. ఉదయం ఐదు గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రతిరోజు 18 గంటలు జరుగుతాయని చెప్పారు. ఈ 11 రోజుల నిర్వహణలో ఒక్కో రోజు ఒక ప్రముఖ ఆధ్యాత్మిక గురువులచే ధ్యాన బోధ జ్ఞానమార్గాలను చూపిస్తారని తెలిపారు. మోటివేషనల్ ప్రసంగాలతో పాటు సాంస్కృతి కార్యక్రమాలు సైతం నిర్వహిస్తున్నట్లుగా పేర్కొన్నారు. కనుక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ధ్యాన దినోత్సవ సంబరాలను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ధ్యాన దినోత్సవ సంబరాల పోస్టర్ ను ఆవిష్కరించారు.

## భవిష్యత్తులో మరింత ప్రభావవంతంగా పని చేయాలి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : భవిష్యత్తులో మరింత ప్రభావవంతంగా పని చేయాలని తెలంగాణ అగ్రసేన్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా కోరారు. అగ్రసేన్ బయోడేటా కమిటీ సమావేశం అగ్రసేన్ సమాజ్ మలక్‌పేట్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం జరిగింది. తెలంగాణ అగ్రసేన్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా ముఖ్య అతిథిగా, జోన్ కోఆర్డినేటర్ మహేంద్ర కుమార్ అగర్వాల్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ అగ్రసేన్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా తన ప్రసంగంలో అగ్రసేన్ బయోడేటా కమిటీ చేస్తున్న సామాజిక సేవను ప్రశంసించారు. సమావేశంలో ప్రసంగించిన పంకజ్ కుమార్ సంఘి, వధూవరుల తల్లిదండ్రులు తమ పిల్లల బయోడేటాను కమిటీకి సమర్పించాలని కోరారు. కమిటీ చైర్మన్ దుర్గా ప్రసాద్ బన్సాల్ కమిటీ కార్యకలాపాలను హైలైట్ చేసి సభ్యుల సహకారాన్ని ప్రశంసించారు. ఈ సమావేశానికి సంఘంలోని అనేక మంది ప్రముఖులు హాజరయ్యారు. బయోడేటా కమిటీ ప్రముఖులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు దుర్గాప్రసాద్ బన్సాల్, సురేష్ పట్వారీ, మహావీర్ ప్రసాద్ అగర్వాల్, పంకజ్ కుమార్ సంఘీ, లజపత్ రాయ్ గుప్తా, అశోక్ అగర్వాల్, ప్రదీప్ బన్సాల్, శైలేష్ అగర్వాల్, సత్యనారాయణ మోడీ, సురేష్ గోయల్, దినేష్ గోయల్, సతీష్ బన్సల్, హర్ష్ రవి బన్సల్, సంతోష్ బన్సల్, సంతోష్ బన్సల్, శివరాజ్, సంతోష్ బన్సల్ తదితరులు పాల్గొన్నారు.

## 'విశ్వకర్మ వేద విజ్ఞానం'–పుస్తకావిష్కరణ!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : విశ్వకర్మ సూక్త మంత్ర ములు– భావములను 'విశ్వ కర్మ –వేద విజ్ఞానమ పుస్తకంగా తీసుకువచ్చారు కొండపి శ్రీ వేంకట గణేష్ బాబు ఈపుస్తకాన్ని సమర్పిం చారు. దేశీయ విశ్వబ్రాహ్మణ సంఘం(1985) వ్యవస్థాపకులు వ్యవస్థాపకులు డా.కొండపి నాగేశ్వరరావు. వారి కుమారుడే గణేష్‌బాబు. తండ్రి వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్తున్న గణేష్‌బాబును విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం ప్రతినిధులు ఆత్మీయంగా అభినందించారు.విశాఖ పట్నంలో శ్రీవీరబ్రహ్మేంద్ర దేశీయ విశ్వబ్రాహ్మణ అసోసియేషన్‌గా తన తండ్రి రిజిస్ట్రేషన్ చేసి సంఘానికి ఎంతో సేవ చేసారని కొండపి పేర్కొన్నారు.టి.గౌరీశంకర్(విశ్వబ్రాహ్మణ ధర్మపీఠః సభాపతి),డా.పెదపాటి నాగేశ్వరరావు,ఆచార్య చంద్రపాటి నాగవం ప్రసాదరావు, గార్లపాటి గురుబ్రహ్మేచార్యులు,పులుకూరి చంద్రప్రకాశరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.పెదపాటి ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. నాగరఖండము రెండో భాగాన్ని కూడా ఈ సభలో ఆవిష్కరిం చారు.ఎర్రోజు లక్ష్మణాచార్యులు,గార్లపాటి గురుబ్రహ్మాచార్యులు,డా.కొల్లోజు కనకాచార్యులు, పులుకూరి చంద్ర ప్రకాశరావు,కొండపి శ్రీవెంకట గణేష్‌బాబు –సంపాదకులుగా వ్యవహరించారు. రాంనగర్‌లోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఈ సభ జరిగింది.

## కోదాటి యుగంధర్‌కు ఘన సత్కారం!

**- కామన్ డయాస్ ఆధ్వర్యంలో కోదాటి నారాయణ రావు 112 వ జయంతి వేడుకలు!!**




ముషీరాబాద్ మేజర్ న్యూస్: గ్రంధాలయ ఉద్యమ నేతకోదాటి నారాయణ రావు 112వ జయంతిని సిటీ సెంట్రల్ లైబ్రరీ లో కామన్ డయాస్ సంస్థ అధ్యక్షులు తంగెళ్లపల్లి కనకా చారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కోదాటి కుమారుడు కోదాటి యుగంధర్ గ్రంధాలయ రిటైర్డ్ ఉద్యోగి వై.విజయలక్ష్మి( కోదాటి కోడలు)లను ఘనంగా సత్కరించారు. కోదాటి గ్రంధాలయ ఉద్యమానికి జాతీయ ఉద్యమానికి చేసిన సేవలు గొప్పవని కోదాటి యుగందర్ పేర్కొన్నారు.కోదాటి జయంతిని ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని యుగందర్ కోరారు.కోదాటి జీవితం వ్యక్రిత్వం గొప్పదని దైవజ్ఞ శర్మ కొనియాడారు.బీ ఆర్ ఎస్ యువనేత ముఠా జయసింహా సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞ శర్మ హైదరాబాద్ నగర గ్రంధాలయ సంస్థ కార్యదర్శి పి పద్మజ గ్రంధాలయ రిటైర్డ్ ఉద్యోగి బుచ్చయ్య శేఖర్ గుప్తఅతిథులుగా హాజరయ్యారు.గ్రంధాలయ ఉద్యోగులను జర్నలిస్టులను గ్రంధాలయ అభివృద్ధికి సహకరిస్తున్న విద్యార్థులను ఆత్మీయంగా సత్కరించారు.ఈ సందర్భంగా కవి సమ్మెళ్ళనం నిర్వహించారు.10మంది కవులు కవితా గానం చేశారు.మహతి వ్యాఖ్యానమ్అందించారు.ప్రశాంతి ప్రవల్లిక రేణుక రాజేష్ ఉద్యోగులనుచిలుకూరి అఖిలేష్ గుడి గణేష్ జయ సూర్య – జర్నలిస్ట్ లను సత్కరించారు.ఈటల సమ్మన్న వలభోజు బోనాల ప్రకాష్ బసవోజు బొలిముంత వెంకట రమణ విజయ భారతి అనురాధమిద్దె సురేష్ అమీన్ గుళ్ళపల్లి ఆంజనేయులు – కవులను సత్కరించారు.



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇటీవల జరిగిన వార్డుల పున్నర్ విభజనలో లోటుపాట్లను సర్దుబాటు చేయాలని మేయర్ గద్వాల విజయలక్ష్మి ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్ ఎమ్మెల్యేలు కార్పొరేటర్లు కలిసి జిహెచ్ఎంసి కమిషనర్ కర్నల్ ని కోరినట్లు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు ఈ సందర్భంగా జిహెచ్ఎంసి కమిషనర్ సానుకూలంగా స్పందించి త్వరలో సర్దుబాటు చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్

## బాగ్ లింగంపల్లి డివిజన్ పద్మ కాలనీ, అచ్చయ్య నగర్ బస్తీలను చేర్చాలి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : బాగ్లిం గంపల్లి డివిజన్ ను చిక్కడపల్లి డివిజన్ గా పేరు మార్చి అచ్చయ్య నగర్ బస్తి, పద్మా నగర్ కాల నీలను చేర్చాలని చిక్కడపల్లి వాసి సి. వినయ్ కుమార్ జిహెచ్ ఎంసి కమిషనర్, డీఎంసీ రామానుజ రెడ్డిలకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ ...బాగ్లింగంపల్లి డివిజన్లో 21 బూతులు ,25 వేల ఓటర్లు మాత్రమే ఉన్నాయని తెలిపారు. అడిక్మెట్ డివిజన్లో 39 బూతులు, 40 వేల ఓటర్లు ఉన్నారని వివరించారు. ప్రస్తుతం డివిజన్లో ఉన్న పద్మ కాలనీ బాగ్లింగంపల్లి డివిజన్లో చేర్చాలని ఆయన కోరారు. అదేవిధంగా గతంలో చిక్కడపల్లి డివిజన్ ఉండేదని, బాగ్ లింగంపల్లి గా, రాంనగర్ డివిజన్ గా మార్చారని తెలిపారు. ప్రస్తుతం భాగలింగంపల్లిగా మార్చిన స్థానిక ప్రజలు మాత్రం చిక్కడపల్లి డివిజన్ గా మార్చాలని కోరుతున్నారని తెలిపారు.

## నిరుపేద అంత్యక్రియలకు ఐదు వేల ఆర్థిక సహాయం అందజేసిన 'పిట్టల నాగరాజు'



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వినాయక నగర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త టింకూ తండ్రి మల్లయ్య గత కొన్ని రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి కన్నుమూశారు. ఆయన మరణ వార్త తెలుసుకొన్న వినాయక్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పిట్టల నాగరాజు, మృతుడి కుటుంబాన్ని పరామ ర్శించారు. వారికి ధైర్యం చెప్పి, అంత్యక్రియల కోసం తన వంతుగా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుం దని భరోసానిచ్చారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆశీర్వాదం ఎల్ల వేళలా మీకు ఉంటుందన్నారు. తామందరం మృతుడి కుటుంబానికి ఎప్పుడూ తోడుగా ఉంటామని, ఆర్థికంగానే కాకుండా కుటుంబ మంచి చెడులు కూడా చూసుకుంటానని పిట్టల నాగరాజు భరోసానిచ్చారు.

## కరాటే ఛాంపియన్‌షిప్‌లో శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ విద్యార్థుల సత్తా

**హైదరాబాద్‌లో స్వర్ణం, కాంస్య పతకాలు సాధించిన సహితి, జ్ఞానేశ్వర్**




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: తెలంగాణలోని హైదరాబాద్‌లో డిసెంబర్ 13, 14, 2025 తేదీలలో సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో సెయికో–కై కరాటే తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన హైదరాబాద్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ 2025లో యూసఫ్ గూడ డివిజన్ శ్రీకృష్ణ నగర్ శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రదర్శన కనబరిచి పాఠశాలకు గౌరవాన్ని తెచ్చిపెట్టారు. ఈ పోటీలలో ఆ పాఠశాల విద్యార్థులు స్వర్ణం, కాంస్యం పతకాలను గెలుచుకున్నారు.స్వర్ణ పతకం: 7వ తరగతి విద్యార్థిని ఎం. సాహితి అండర్–14 బాలికల జూనియర్ విభాగంలో జరిగిన వ్యక్తిగత కటా పోటీలో గోల్డ్ మెడల్ సాధించింది. కాంస్య పతకం: 9వ తరగతి విద్యార్థి కె. శ్రీ జ్ఞానేశ్వర్ అండర్–14 బాలుర జూనియర్ విభాగంలో జరిగిన వ్యక్తిగత కటా పోటీలో కాంస్య పతకం కైవసం చేసుకున్నారు. విజేతలైన విద్యార్థులను పాఠశాల చైర్ పర్సన్ భవాని శంకర్, శిరీష శంకర్, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు. వారి ఉత్తమ ప్రదర్శన భవిష్యత్తులో మరిన్ని విజయాలకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు.

PUBLIC NOTICE
**IN THE COURT OF THE HON'BLE Vth ADDL JUNIOR CIVIL JUDGE: CCC: AT L.B. NAGAR**
O.S.NO. 914 OF 2025
Between:
Kamala Patel and others ...Plaintiffs
And
1. All Concerned
2. The Tahsildar, Sarrornagar. Telangana-500035. ...Defendants

Please take notice that the petitioner has filed the above suit to declare the plaintiffs as the legal heirs of Late Pokar Mahender Patel @ Mahender Kumar Patevide O.S. No 914 of 2025 on 02-01-2025 on the file of VthAddl Junior civil judge, city civil court, Hyderabad, Any persons having objections may appear before the above-named court at 10.30 am on the said date either in person or through an advocate, failing which the matter will be heard ex-parte and orders will be passed on merits. Hence this notice.
//BY THE ORDER OF THE COURT//
**NARAYANDAS JHAWAR**
**MEGHA JHAWAR,**
ADVOCATES
Goshamahal, Hyderabad, Telangana.
Cell: 9440009495
9908336554

## డివిజన్ల విభజనను కాంగ్రెస్ ప్రభుత్వం ఇష్టారీతిగా చేపట్టింది : రవికుమార్ యాదవ్



కొండాపూర్,మేజర్ న్యూస్ : జీహెచ్ఎంసీ పరిధిలో డివిజన్ల విభజనను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా ఇష్టారీతిగా చేపట్టిందని బీజేపీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్ తీవ్ర విమర్శలు చేశారు. ఓఆర్ఆర్ లోపల ఉన్న ప్రాంతాలను జీహెచ్ఎంసీ పరిధిలోకి తీసుకువస్తూ, ఇప్పటికే ఉన్న డివిజన్లను విభజించి మొత్తం 300 డివిజన్లుగా రూపొందించడం ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు.డివిజన్ల సరిహద్దులను ప్రకటిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోపై అభ్యంతరాలు తెలుపుతూ, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు, బీజేపీ తెలంగాణ డిలిమిటేషన్ మానిటరింగ్ కమిటీ కన్వీనర్ ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్‌తో పాటు శేరిలింగంపల్లి బీజేపీ నాయకులు పాల్గొన్నారు.రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ, శేరిలింగంపల్లి డివిజన్ విభజనలో దాదాపు 70 వేల ఓటర్లు అలాగే మిగిలిపోయారని తెలిపారు. మసీద్ బండ డివిజన్‌ను కేవలం 12 బూతులకే పరిమితం చేయడం అన్యాయమన్నారు. పాపిరెడ్డి కాలనీ, రాజీవ్ గృహ కల్ప, ఆరంభ టౌన్‌షిప్, సందయ్య నగర్, సురభి కాలనీ నుంచి గోపి చెరువు నాలా మీదుగా చాకలి చెరువు నాలా వరకు ఉన్న అరబిందో గ్రేటర్ కమ్యూనిటీ ప్రాంతాలను మసీద్ బండ డివిజన్‌లో కలపాలని డిమాండ్ చేశారు.అలాగే బీకే ఎన్‌క్లేవ్ డివిజన్‌ను మక్త గ్రామస్థుల కోరిక మేరకు మక్త మహబూబ్‌పేట్ డివిజన్‌గా మార్చాలని, మాతృశ్రీ నగర్ డివిజన్ సరిహద్దుల ఏర్పాటు కూడా పూర్తిగా గందరగోళంగా ఉందన్నారు.డివిజన్ల విభజన జనాభా ప్రాతిపదికన జరిగిందా లేదా ఓటర్ల జాబితా ఆధారంగా జరిగిందా అనే విషయాన్ని ప్రభుత్వం ప్రజలకు స్పష్టంగా తెలియజేయాల్సిన బాధ్యత ఉందన్నారు. గూగుల్ మ్యాప్ ఆధారంగా డివిజన్లను విభజించడం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనమన్నారు.ప్రజల నుంచి, రాజకీయ పార్టీల నుంచి ఎలాంటి సూచనలు తీసుకోకుండా డివిజన్ల విభజన చేపట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన సరిహద్దుల ప్రకారం ఏ కాలనీ, ఏ బస్తీ ఏ డివిజన్ పరిధిలోకి వస్తుందో ప్రభుత్వానికే స్పష్టత లేదని ప్రశ్నించారు.ఇదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తే, రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. తెలంగాణ ప్రజలు చైతన్యవంతులని, ప్రభుత్వం చేస్తున్న ప్రతి చర్యను గమనిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు మహిపాల్ రెడ్డి, బుచ్చిరెడ్డి, ఎల్లేష్, సీనియర్ నాయకులు వసంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మానవీయ విలువలకు ప్రతిరూపం ప్రశ్నోత్తర రత్నమాలిక



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 15 : మానవీయ విలువలు, గురుశిష్య బంధాలకు ప్రతిరూపంగా ప్రశ్నోత్తర రత్నమాలిక గ్రంథమని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారుడు, విశ్రాంత ఐఏఎస్ అధికారి డా. కె.వి. రమణాచారి అన్నారు. ప్రముఖ సాహితీవేత్త డా. బి. రామాచార్యులు రచించిన ఆదిశంకరాచార్య ప్రశ్నోత్తర రత్నమాలిక గ్రంథ ఆవిష్కరణ సభ రమణాచారి క్యాంపు కార్యాలయంలో సాధన సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రమణాచారి పాల్గొని గ్రంధాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదిశంకరుల జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమన్నారు. ఈ గ్రంథం యువతకు దిక్సూచిగా నిలుస్తుందని, ప్రశ్నించడం ద్వారా జ్ఞానాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. సంస్కృత శ్లోకాలను రామాచార్యులు తెలుగులోకి అనువదించారని ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని పుస్తకాలు రచించాలని ఆకాంక్షించారు. కసిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షోపన్యాసంలో ఉత్తమ గురువు, ఉన్నత శిష్యుల అనుబంధం, జ్ఞానతృష్ణ తెలుసుకోవడానికి ఈ గ్రంథం తోడ్పడుతుందని స్పష్టం చేశారు. డా. వెనిగళ్ళ రాంబాబు గ్రంథ పరిచయం చేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు సాధన నరసింహా చార్య, కార్యదర్శి శంభుని కుమార్, సంయోజకుడు నరేంద్ర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఆర్చరీ పోటీల్లో కాంపౌండ్ విభాగం ముగింపు, జస్టిస్ కే లక్ష్మణ్ చేతుల మీదుగా విజేతలకు బహుమతులు





ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : హైదరాబాద్ బేగంపేటలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ మైదానంలో పది నుంచి పందొమ్మిది డిసెంబర్ వరకు నిర్వహించిన నలభై ఐదవ సీనియర్ జాతీయ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో ఈరోజు కాంపౌండ్ విభాగం పోటీలు విజయవంతంగా ముగియగా, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కే లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ జాతీయ స్థాయి పోటీలను భారత ఆర్చరీ సంఘం మరియు తెలంగాణ ఆర్చరీ సంఘం సంయుక్తంగా నిర్వహించగా, దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి అగ్రశ్రేణి విలువిద్యాకారులు పాల్గొన్నారు. పురుషుల యాభై మీటర్ల ఓవరాల్ విభాగంలో మహారాష్ట్రకు చెందిన ఓజస్ ప్రవీణ్ డియోటాలే స్వర్ణం సాధించగా, పంజాబ్‌కు చెందిన అభిజిత్ సింగ్ రజతం, ఢిల్లీకి చెందిన అభిషేక్ వర్మ కాంస్యం గెలుచుకున్నారు. మహిళల యాభై మీటర్ల ఓవరాల్ విభాగంలో మహారాష్ట్రకు చెందిన అదితి గోపిచంద్ స్వామి స్వర్ణ పతకం సాధించగా, అదే రాష్ట్రానికి చెందిన మధుర ధమంగోంకర్ రజతం, పశ్చిమ బెంగాల్‌కు చెందిన రాజ్‌బన్షీ రామ్‌దినా కాంస్యం అందుకున్నారు. జట్టు పోటీల్లో ఢిల్లీ, మహారాష్ట్ర, హర్యానా జట్లు ప్రతిభ చూపగా, ఈ కార్యక్రమంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ చైర్మన్ గుస్తీ జె నోరియా, ఆర్చరీ ప్రీమియర్ లీగ్ చైర్మన్ అనిల్ కామినేని, తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షులు టి రాజు, కార్యదర్శి అరవింద్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు అశ్విన్ రావు, డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు పుట్టా శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వరసిద్ధి వినాయక ఆలయంలో బిఆర్ఎస్ నాయకుల ప్రత్యేక పూజలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం సీనియర్ బిఆర్ఎస్ నాయకులు దీపావళి శ్రావణ్‌కుమార్, గుత్తా లక్ష్మణ్‌రెడ్డి, దీపావళి శ్రీకాంత్‌లు హై కోర్టు కాలనీలోని శ్రీ వరసిద్ధి వినాయక ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని, శాంతి సమాజ నిర్మాణం జరగాలని ఈ సందర్భంగా స్వామి వారిని వారు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు, కాలనీల వాసులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని ంంగాల్లో అగ్రగామిగా నిలుపుతా



మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కాలనీలో రూ. 1.45 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు, వరద నీటి కాల్వ నిర్మాణ పనులను పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గోకుల్ ప్లాట్స్ కాలనీలో చేపట్టనున్న అభివృద్ధి పనులను త్వరితగతిన, నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని, అసంపూర్తిగా ఉన్న వరద నీటి కాలువ పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ డీఈ శ్రీదేవి, నాయకులు బ్రిక్ శ్రీనివాస్, గుమ్మడి శ్రీనివాస్, సాంబయ్య, సంజీవ రెడ్డి, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు వసతి కల్పించిన పద్మావతీ కాలనీ సంక్షేమ సంఘం

### కమిటి సభ్యులకు సన్మానం చేసిన అయ్యప్ప స్వాములు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ పద్మావతీ బ్యాంక్ కాలనీ సంక్షేమ సంఘం కమ్యూనిటీ హాల్‌లో 41 రోజుల పాటు అయ్యప్ప స్వాములు దీక్ష తీసుకొని పూజలు చేసుకోవడానికి కమ్యూనిటీ హాల్ లో కమిటి సభ్యులు సౌకర్యం కల్పించారు. అయ్యప్ప స్వాముల యొక్క సాధక బాధకాలను గుర్తించి మండల దీక్షలు చేసుకోవడానికి ఉచితంగా కమ్యూనిటీ హాల్ లో వసతి సౌకర్యం కల్పించిన కాలనీ సంక్షేమ సంఘం కార్యవర్గానికి సుమిత్ర గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాముల బృందం శాలువాతో సత్కరించి మెమొంటోలను అందజేశారు. ఈ సందర్భంగా సుమిత్రన్ గురుస్వామి మాట్లాడుతూ పేద, మధ్య తగరతి వర్గాలకు చెందిన కన్నె స్వాములకు మాలా ధారన కోసం తమ వద్దకు వస్తుంటారని, కానీ వారికి 41 రోజుల పాటు మండల దీక్షలు చేసుకోవడం కోసం నివాసం ఉండడానికి వసతి సౌకర్యం లేని వారు అనేక మంది ఉంటారన్నారు. అట్టి వారికి వసతి కల్పించడానికి తాను నివాసం ఉంటున్న పద్మావతీ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులను కలిసి అయ్యప్ప స్వాములను కమ్యూనిటీ హాల్‌లో వసతి కల్పించాలని కోరగా స్పందించిన కాలనీ అధ్యక్షుడు కొత్త రాజుగౌడ్ కాలనీ కార్యవర్గంతో మాట్లాడి కమ్యూనిటీ హాల్‌లో వసతి సౌకర్యం కల్పించారని తెలిపారు. సహకరించినందుకు కృతజ్ఞతగా వారిని సత్కరించి మెమొంటలో అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కొత్త రాజుగౌడ్, కార్యనిర్వాహణ అధ్యక్షులు బి. రామయ్య, ప్రధాన కార్యదర్శి వై. కిషన్, కోశాధికారి పాండు రంగారావు, ఉపాధ్యక్షులు వై. సుభాష్, బి. రఘురామారావు, కార్యదర్శులు సాయికుమార్, టి. కిరణ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు వి. రవికుమార్, మదన్, సలహాదారులు చంద్రశేఖర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## నిరంతరం ప్రజా సేవలో ఉండే దేవరింటి మస్తాన్ రెడ్డి





అల్లాపూర్, మేజర్ న్యూస్ : నిరంతరం ప్రజా సేవలో ఉండే దేవరింటి మస్తాన్ రెడ్డి లాంటి నాయకులను కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహిస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ గారు అన్నారు. త్వరలో జరగబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో యువతరానికి పెద్దపీట వేస్తామని తెలిపారు. కొత్తగా ఏర్పడిన గాయత్రినగర్ డివిజన్ (254) నుంచి దేవరింటి మస్తాన్ రెడ్డి ఆధ్వర్యంలో బండి రమేష్ గారి సమక్షంలో వందిమంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడిన బండి రమేష్ గారు.. రేవంత్ రెండేళ్ల పాలన పేద ప్రజలకు వరంగా మారిందన్నారు. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఫ్రీ కరెంట్, సన్న బియ్యం పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని చెప్పారు. మస్తాన్ రెడ్డి కోరిన హామీలను అమలు చేస్తామని, కమ్యూనిటీ హాల్ ను శ్రీ వివేకానంద నగర్ కాలనీ వాసులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని బండి రమేష్ గారు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో టిపిసిసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, నరసింహ యాదవ్, విట్టల్ రెడ్డి, కనకయ్య, రేష్మ, రవి ముదిరాజ్, సుంకన్న, రంగా రావు, జమీర్, రఘుపతి రెడ్డి, సప్పిడి భాస్కర్, అహమ్మద్, పల్లపు వేణు, జమీల్, రంగారావు, సుధాకర్ రెడ్డి, సుదాకర్, ఆది నారాయణ, సతీష్ రెడ్డి, పవన్ కుమార్, బొంత రవి, సత్యనారాయణ, అనిల్, రామారావు, రమేష్ ఆచారీ, నరేందర్, ఉపేందర్ తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు, కాలనీ వాసులు భారీగా పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకే బస్తీ పర్యటన

## చంపాపేట్ డివిజన్‌లో ప్రతి బస్తీ, ప్రతి కాలనీ అభివృద్ధే నా లక్ష్యం : కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : చంపాపేట్ డివిజన్ లో నెలకొన్న ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి పరిష్కరించాలనే లక్ష్యంతో బస్తీ పర్యటన చేపట్టినట్లు కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి తెలిపారు. దీనిలో భాగంగా సోమవారం డివిజన్ పరిధిలోని పోచమ్మ గడ్డ బస్తీలో జీహెచ్ఎంసీ శానిటేషన్, ఇంజనీరింగ్, ఎలక్ట్రిసిటీ, వాటర్ వర్క్స్ తదితర విభాగాల అధికారులతో కలిసి బస్తీ వాసులతో ప్రత్యక్షంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికుల సమస్యలను పరిశీలించి సంబంధిత అధికారులకు తక్షణ చర్యల కోసం సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పోచమ్మ గడ్డలోని శ్రీ నల్ల పోచమ్మ తల్లి దేవాలయ పునఃనిర్మాణానికి సొంత నిధుల రూ.25 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. పూజా కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు అనుకూలంగా, భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆలయ నిర్మాణం చేపడతామని తెలిపారు. ఈ పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే పోచమ్మ గడ్డలో రూ.40 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని, బస్తీలో పూర్తిస్థాయిలో కేబుల్ వైర్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. చంపాపేట్ డివిజన్‌లో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, భవిష్యత్తులో మరిన్ని మౌలిక వసతుల పనులు చేపట్టి కాలనీలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. చంపాపేట్ డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కార చర్యలు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనకు తాను పూర్తిగా కట్టుబడి ఉన్నానని తెలిపారు. పోచమ్మ గడ్డ అభివృద్ధికి ఎల్లవేళలా తమ సహాయ సహకారాలు కొనసాగుతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ ఏఈ సురేష్, వాటర్ వర్క్స్ ఇన్‌స్పెక్టర్ సంజీవ్, జవాన్ నరసింహ, ఎస్ఎఫ్ఏ శరత్, కరెంట్ లైన్‌మన్ గణేష్, పోచమ్మ గడ్డ బస్తీ వాసుల ప్రెసిడెంట్ గంగా బాబు, జనరల్ సెక్రటరీ నరసింహ, రమేష్, బాలకృష్ణ, రాగం నాథ్, అశోక్, ప్రదీప్ సింగ్, బీజేపీ చంపాపేట్ డివిజన్ అధ్యక్షులు పొరెడ్డి రవీందర్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు లింగాల దశరథ్ గౌడ్, కరుణాసాగర్, గూడూరు అవినాష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుమిత్ సింగ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలగిరి గౌతమ్ మోడల్ స్కూల్‌లో టాలెంట్ టెస్ట్ !





హైదరాబాద్, మేజర్‌న్యూస్: తిరుమలగిరి గౌతమ్ మోడల్ స్కూల్ వారు నిర్వహించిన గౌతమ్ టాలెంట్ టెస్ట్‌లో విజేతలకు శనివారం బహుమతులు అందజేశారు. వివరాలలోకి వెళితే గౌతమ్ మోడల్ స్కూల్ వారు 3నుండి 10వ తరగతి వరకు నిర్వహించిన గౌతమ్ టాలెంట్ టెస్ట్ ప్రతి క్లాస్‌కి ముగ్గురు విజేతలను ఎంపిక చేశారు. వారిలో మొదటి విజేతకు 1200 రూపాయిలు, రెండవ విజేతకు 800 రూపాయిలు. మరియు మూడవ విజేతకు 500 రూపాయిలు అందజేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా ప్రిన్సిపాల్ కల్పన మాట్లాడుతూ విద్యార్థులలోని మానసిక వికాసం పెంపొందించుటకు ప్రతి సంవత్సరం ఈ టాలెంట్ టెస్ట్‌ను నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి తరగతిలో ముగ్గురికి అన్ని గౌతమ్ మోడల్ స్కూల్ బ్రాంచులలోని విద్యార్థులతో మరొక ఫైనల్ టాలెంట్ టెస్ట్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డీన్ మధుకుమార్, ప్రిన్సిపాల్ కల్పన, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని జయప్రదం చేశారు.

# విద్యాశాఖకే సవాల్ విసిరిన రీసోనెన్స్ విద్యాసంస్థ

- రీసోనెన్స్ విద్యాసంస్థ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి - ప్రజా వాణిలో ఫిర్యాదు చేసిన, ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా డిసెంబర్ 14న రీసోనెన్స్ విద్యాసంస్థ చేపట్టిన మెగా రీసో ఫాస్ట్(టాలెంట్ టెస్ట్) ను నిలుపుదల చేస్తూ, హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి ఇచ్చిన ఆదేశాలను భేఖాతారు చేస్తూ.. ఆన్లైన్ ద్వారా టెస్ట్ ను నిర్వహించారని, విద్యాశాఖకే సవాల్ విసిరిన రీసోనెన్స్ విద్యాసంస్థపై కఠిన చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) హైదరాబాద్ జిల్లా సమితి డిమాండ్ చేసింది. సోమవారం హైదరాబాద్ కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజా వాణి లో ఆర్డీఓ వెంకట చారి కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్ మాట్లాడుతూ, విద్యాహక్కు చట్టం సెక్షన్ 13 ప్రకారం విద్యార్థులకు ఎటువంటి టాలెంట్, మెరిట్, స్కాలర్ షిప్ టెస్టులను విద్యా వ్యాపారంగా నిర్వహించొద్దని ఆదేశాలు ఉన్నా, కేవలం వ్యాపారమే ధ్యేయంగా కార్పొరేట్ విద్యాసంస్థలు వ్యవహరిస్తున్నాయని ధ్వజమెత్తారు. రీసోనెన్స్ సంస్థ విద్యాశాఖ ఆదేశాలను పట్టించుకోకుండా ఇష్టారీతిన వ్యవహరించడం దుర్మార్గమన్నారు. అసలు ఇప్పటివరకు రీసోనెన్స్ పాఠశాలలే ఏర్పాటు చేయలేదని, లేని పాఠశాలలు ఉన్నట్టు చూపిస్తూ టాలెంట్ టెస్టులు నిర్వహించడం అంటే, సమాజాన్ని ప్రభుత్వాలను మోసం చేయడమేనని, అందుకే విద్యాశాఖ ఈ పరిణామాన్ని తీవ్రంగా పరిగణించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇది కేవలం ఒక్క రీసోనెన్స్ విద్యాసంస్థపై తమ పోరాటం కాదని, విద్యాహక్కు చట్టాన్ని ఉల్లంఘించి ధిక్కరించే ప్రతి విద్యాసంస్థపై తాము ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. అందుకే విద్యాశాఖ ఎప్పటికప్పుడు కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలపై పర్యవేక్షణ ఉండాలని వారు విద్యాశాఖను డిమాండ్ చేశారు. తల్లిదండ్రులు మోసపూరిత ప్రకటనల పట్ల, విద్యాసంస్థల మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, నేతలు అనీల్ కుమార్,కిరణ్ పాల్గొన్నారు.




# మైనార్టీ శాఖ మంత్రి అజారుద్దీన్‌ని కలిసిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ శాఖ మంత్రి అజారు ద్దీన్ ని సోమవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో వెళ్లి కలిశారు. అలాగే మైనార్టీ వెల్ఫేర్ సెక్రెటరీ షఫీఉల్లాను. మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి తోడ్పాటునందించా లని కోరారు. రాబోయే క్రిస్మస్ పండుగ సంద ర్భంగా క్రైస్త వులకు అందించే ఫీస్ట్‌కు నిధు లు కేటాయించాలన్నారు. చర్చిలకు పెయిం టింగ్, లైటింగ్ పనుల కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు. ముస్లిం, క్రైస్త వులకు సంబంధించిన స్మశాన వాటికలకు అవసరమైన స్థలాలు కేటాయిం చాలని, పాస్టర్లకు జీతాలు అందించే విధా నంపై చర్యలు తీసుకోవాలన్నారు. హెూలీ ల్యాండ్ టూర్ కు క్రైస్తవ సోదరులను తీసు కెళ్లేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కోరా రు. ఈ కార్య క్రమంలో బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు అమీనుద్దీన్, మేకల రాముయా దవ్, వంశీముదిరాజ్, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, హేమంత్ పటేల్, చిన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభోత్సవం!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ముషీరాబాద్ నియోజకవర్గం లోని ముషీరాబద్ డివిజన్ పరిధి బాపూజీ నగర్ లో డ్రైనేజ్ పైప్ లైన్ వర్క్ ప్రారంభోత్సవం చేయడం జరిగింది కార్యక్రమంలో ముషీరాబద్ శాసన సభ్యులు ముఠా గోపాల్ రాష్ట్ర నాయకులు ఎడ్ల హరిబాబు యాదవ్ కె. బాబు రావు, శ్రీకాంత్ ముదిరాజ్, అజయ్ ముదిరాజ్, మంథని దశరద్, ఎయిర్టెల్ రాజు, శ్రీధర్ రెడ్డి, ముచ్చకుర్తి ప్రభాకర్, బి.శ్రీనివాస్, జి. అశోక్, పాన్ షాపు బాబు, నరేష్ ముదిరాజ్,ఖలీల్, గోరకనాద్,వీరేష్,డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు : డీసీ జకియా సుల్తానా



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి సర్కిల్ ఉప కమిషనర్ జకియా సుల్తానా అధికారులను ఆదేశించారు. సోమవారం ఆమె అధ్యక్షతన మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆమె, ప్రజల నుంచి మొత్తం 8 పిర్యాదులు స్వీకరించారు. ఇందులో టౌన్ ప్లానింగ్ - 2, ఇంజనీరింగ్ -3, వెటర్నరీ - 1, ఎలక్ట్రికల్ -1, యుబిడి - 1 విభాగాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయని, ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు డీసీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# 500 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేసిన సయ్యద్ రిజ్వాన్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : రేపు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మధు యాష్ కి గౌడ్ పుట్టినరోజు సందర్భంగా లింగోజిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ రిజ్వాన్ ఆధ్వర్యంలో పేద మహిళలు 500 మందికి చీరలు పంపిణీ చేశారు. స్థానిక కాసిస్ ఫంక్షన్ హాల్ లో మధు యాష్ కి గౌడ్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శాలిని, మస్జిద్, ఇమామ్, అక్బర్ అలీ, షాకీర్, అనిల్ యాదవ్ ,అక్రమ భాయ్ , గౌస్ ,శ్రీధర్ గౌడ్, రమేష్ ,విజయ, లోకేష్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

# లెక్చరర్స్ కాలనీ డివిజన్‌ను అదే పేరుతో కొనసాగించాలి

## జోనల్ కమీషనర్‌కు కాలనీ నివాసితుల సంక్షేమ సంఘం వినతి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ప్రభుత్వం నూతనంగా ప్రకటించిన కొత్త జిహెచ్ఎమ్‌సి కార్పోరేషన్ల గెజిట్ నోటిపికేషన్‌లో లెక్షరర్స్ కాలనీ డివిజన్ ( జిహెచ్ఎమ్‌సి వార్డు నెంబర్ 47 ) ను అదే పేరుతో కొనసాగించాలని లెక్షరర్స్ కాలనీ నివాసితుల సంక్షేమ సంఘం ప్రతినిధులు కోరారు. ఈ మేరకు కాలనీ అధ్యక్షులు కొప్పుల శ్రీనివాస్‌రెడ్డి, కాలనీ ప్రధాన కార్యదర్శి చింతపల్లి కృష్ణయ్యలు ఎల్బీనగర్ జోనల్ కమీషనర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లెక్షరర్స్ కాలనీ అతిపెద్ద కాలనీగా ఉండడమే కాకుండా జాతీయ రహదారి 65 కు ప్రక్కన ఉండడం వలన అందరికి అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కాలనీకి సమీపంలో అనేక విద్యా సంస్థలు, కోర్టు, ఆసుపత్రులు, బస్ డిపో, బస్టాండ్ లు అతి సమీపంగా ఉన్నాయని, అందుకోసం లెక్షరర్స్ కాలనీ డివిజన్‌ను యధావిధిగా కొనసాగించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

# చందానగర్ సర్కిల్‌లో డివిజన్ల పునర్విభజనపై అభ్యంతరాలు

## కమిషనర్ కర్ణన్‌ను,డీసీ శశిరేఖ రెడ్డిలకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఫిర్యాదు






చందానగర్,మేజర్ న్యూస్ : జీహెచ్ఎంసీ పరిధిలో డివిజన్ల ఏర్పాటు ప్రజలకు వ్యతిరేకంగా, అస్తవ్యస్తం గా జరుగుతోందని మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి ఆరోపించారు. రికార్డుల్లో లేని మురికి కాలువలు హద్దులు గా చూపించడం, సుప్రీం కోర్టు కేసులో ఉన్న ప్రభుత్వ భూమిలో రోడ్ లేకున్నా ఉన్నట్టుగా హద్దులు నిర్ణయించడం వంటి అక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.కాలనీలను చీల్చి హద్దులు నిర్ణయించడం, బస్తీలు%-%కాలనీలను వేరువేరు డివిజన్లుగా విభజించడం ద్వారా జనాభా అసమతుల్యత సృష్టించారని, ఇది అధికార పార్టీ ప్రజా ప్రతినిధులకు అనుకూలంగా ఉందని విమర్శించారు. అభ్యంతరాలు తెలపడానికి కనీస మాప్‌లు కూడా ఇవ్వకుండా అధికారులు వ్యవహరిస్తున్నారని అన్నారు.ఈ ప్రజావ్యతిరేక చర్యలను తీవ్రంగా ఖండిస్తూ బి.ఆర్.ఎస్ పార్టీ తరపున శేరిలింగంపల్లి స్థానిక నాయకులతో కలిసి జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, చందానగర్ డిప్యూటీ కమిషనర్ శశిరేఖ రెడ్డి లకు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ లిఖితపూర్వకంగా ఇచ్చామన్నారు.ఈ కార్యక్రమంలో మిద్దెల మల్లారెడ్డి , రోజా, అల్లావుద్దీన్, గౌస్, అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కృషి నగర్ కాలనీ సమస్యలు త్వరలో పరిష్కారం : కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

హాఫీజ్‌పేట్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని కృషి నగర్ కాలనీ వాసులు పలు సమస్యలు, చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. దీనిపై కార్పొరేటర్ శ్రీకాంత్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ పరిధిలోని కృషి నగర్ కాలనీ వాసులు తన దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను స్వయంగా కాలనీలో పర్యటించి పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సహకారంతో కాలనీలో నెలకొన్న వివిధ సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తామని, కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన యూజీడీ పనులను, సీసీ రోడ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. మంజీర తాగునీటి వసతిని మెరుగుపరుస్తామని, కాలనీలో దశలవారిగా అన్ని పనులు పూర్తిచేసి కాలనీలో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కృషి నగర్ కాలనీ అధ్యక్షుడు పద్మనాభన్, ఉపాధ్యక్షుడు



పాపిరెడ్డి, సెక్రటరీ వంశీకృష్ణ రెడ్డి, అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, యశ్వంత్ కుమార్, ప్రసాద్, మహేశ్వర్, సింగారావు, రాజు, జయ కృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# చందానగర్ డివిజన్ విభజనపై కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి తీవ్ర అభ్యంతరం

## మంత్రి పొన్నం ప్రభాకర్, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, కమిషనర్ కర్ణన్‌లకు ఫిర్యాదు



మియాపూర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ విభజన ప్రక్రియపై డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. డివిజన్ విభజనలో అనేక లోపాలు ఉన్నాయని ఆరోపిస్తూ ఆమె రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, కమిషనర్ కర్ణణ్ కి అధికారికంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ విభజన ప్రజల అవసరాలు, డివిజన్ విస్తీర్ణం వంటి ముఖ్య అంశాలను అధికారులు ఏ మాత్రం పరిగణనలోకి తీసుకోలేదని ఆరోపించారు. వార్డుల విభజన శాస్త్రీయంగా జరగకపోవడం వల్ల పాలనా వ్యవహారాల్లో ప్రజలకు గందరగోళం ఏర్పడుతోంది. ఈ విభజన కారణంగా స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే వార్డుల విభజనపై అధికారులు పునః పరిశీలన జరపాలని డిమాండ్ చేశారు. విభజనను పారదర్శకంగా, ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా మార్పులు చేయాలని ఆమె కోరారు.



# మధుయాష్కి గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన కృష్ణగోపాల సేవా సమితి ప్రతినిధులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః టి. పిసిసి ప్రచార కమిటి ఛైర్మన్, మాజీ ఎంపి మధు యాష్కి గౌడ్ పుట్టినరోజును పురస్కరించుకొని కృష్ణ గోపాల్ సేవా సమితి ప్రతినిదులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షుడు కపిల్‌కుమార్ అగర్వాల్, ఉపాధ్యక్షుడు నరోత్తమ్‌కుమార్, జాయింట్ సెక్రటరీ మనోజ్‌గుప్తా, కార్యవర్గ సభ్యులు సిద్దార్ద్ పొల్కంలు యాష్కి గౌడ్‌కు పుష్ప గుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించారు.

## బృందావన్ మెడోస్ కాలనీ నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

### మధుయాష్కి చేతుల మీదుగా ఆవిష్కరింప చేసిన కాలనీ వాసులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని బృందావన్ మెడోస్ కాలనీ సంక్షేమ సంఘం రూపొందించిన నూతన సంవత్సరం (2026) క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. టి. పిసిసి ప్రచార కమిటి ఛైర్మన్, మాజీ ఎంపి మధు యాష్కి గౌడ్ పుట్టిన రోజును పురస్కరించుకొని ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాలనీ వాసులు ఈ సందర్భంగా ఆవిష్కరింపజేశారు. అనంతరం మధు యాష్కి గౌడ్‌కు పెయింటింగ్ ఫోటో ప్రతిమను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పొనుగుపాటి శశికాంత్, జనరల్ సెక్రటరీ వేణు, వైస్‌ప్రసిడెంట్ జగన్, సందీప్, కిరణ్, సౌభాగ్యనగర్ మాజీ ప్రసిడెంట్ నందకిషోర్, జక్కిడి రామస్వామి కాలనీ ప్రసిడెంట్ నాగేంద్ర, కాంగ్రెస్ నాయకురాలు విద్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బల్కంపేట పేరిట డివిజన్ ఏర్పాటు చేస్తే సరిపోతుంది

### సనత్ నగర్ బిజెపి నాయకులు




అమీర్ పేట,మేజర్ న్యూస్:జిహెచ్ఎంసీ డీ లిమిటేషన్ లో భాగంగా బల్కంపేట పేరిట ఒక డివిజన్ ఏర్పాటు చేస్తే సరిపోతుందని సనత్ నగర్ బిజెపి నాయకులు అన్నారు.జిహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోన్ కార్యాలయంలో ఈ మేరకు వినతి పత్రాన్ని సోమవారం సమర్పించారు.సనత్ నగర్ నివాసితులతో కలిసి అధికారి భావనకు వినతి పత్రాన్ని ఇచ్చారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డివిజన్లను విభజించి బికెగూడ,ఎస్ఆర్ నగర్ పేర్లతో కొత్త డివిజన్ల ఏర్పాటుకు ముసాయిదాను తయారు చేశారన్నారు.దాన్ని సనత్ నగర్, అమీర్ పేట డివిజన్ల వాసులు ఆమోదించడానికి ఇష్టపడడం లేదన్నారు.దశాబ్ద కాలం క్రితం బల్కంపేట పేరుతో సనత్ నగర్,అమీర్ పేట డివిజన్ల మధ్య ఒక డివిజన్ ఉండేదని గుర్తు చేశారు.నాటి సరిహద్దుల కూర్పుతో నాలుగు డివిజన్ల ఏర్పాటు బదులు ఒక డివిజన్ బల్కంపేట పేరిట ఏర్పాటు చేస్తే సరిపోతుందని ప్రజలు భావిస్తున్నారన్నారు. కానీ పరిస్థితి అందుకు భిన్నంగా ఉందన్నారు.జిహెచ్ఎంసీ డీ లిమిటేషన్ ముసాయిదా ప్రకారం సనత్ నగర్ డివిజనులో సనత్ నగర్ ప్రధాన బస్టాండ్ లేకపోవడం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేశారు.సనత్ నగర్ కు ప్రధాన గుర్తింపును తొలగించడం సరికాదని అభిప్రాయపడ్డారు. అదే విధంగా 1956లో సనత్ నగర్ డివిజనులోని ఎస్ఆర్టీ క్వార్టర్లు నిర్మాణం జరిగాయన్నారు.1200ల క్వార్టర్లు,52కు పైగా పార్కులు ,మైదానాలు,మంచినీటి రిజర్వాయర్ వంటి అనేక సదుపాయాలు ఎస్ఆర్టీ క్వార్టర్లలో ఉన్నాయన్నారు.డీ లిమిటేషన్ పేరుతో ఎస్ఆర్టీ కాలనీవాసులను అయోమయానికి గురి చేయడం సరికాదన్నారు.ప్రజాభిప్రాయం మేరకు శాస్త్రీయ పద్దతిలో డివిజన్ల డీ లిమిటేషన్ జరగాలని విన్నవించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు లింగంపల్లి నర్సింగ రావు,ఆకుల మహేశ్, వై.శ్రీనివాస్ రావు,కె.సుధాకర్ ముదిరాజ్, అనంత్ రెడ్డి తదితరులున్నారు.

# మిధానిలో స్వచ్ఛత పఖ్వాడా ముగింపు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: రక్షణ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలోని రక్షణ రంగ ప్రభుత్వ సంస్థ మిశ్ర ధాతు నిగమ్ లిమిటెడ్ (మిధాని)లో స్వచ్ఛత పఖ్వాడా%-%2025ను డిసెంబర్ 01 నుండి 15 వరకు రక్షణ ఉత్పత్తి శాఖ, రక్షణ మంత్రిత్వ శాఖ జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఘనంగా నిర్వహించారు. ఈ పఖ్వాడా సందర్భంగా మిధాని ప్లాంట్, కార్పొరేట్ కార్యాలయం, ఏఎంఏటీఎల్ , టౌన్‌షిప్ పరిధుల్లో ఉద్యోగుల చురుకైన భాగస్వామ్యంతో స్వచ్ఛత, పరిశుభ్రత, పర్యావరణ సంరక్షణ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే లక్ష్యంతో విస్తృత కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

స్వచ్ఛత పఖ్వాడా%-%2025 సోమవారం ముగింపు కార్యక్రమం కె. మధుబాల, డైరెక్టర్ (ఫైనాన్స్) అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆమె పఖ్వాడా సమయంలో మిధాని పరిసరాలలో నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమాల కోసం పర్యావరణ నిర్వహణ సేవల విభాగాన్ని ప్రశంసించారు. స్వచ్ఛత అనేది కేవలం పఖ్వాడాకు మాత్రమే పరిమితం కాకుండా సంవత్సరం పొడవునా కొనసాగించాల్సిన అలవాటు కావాలని ఆమె సూచించారు. విజిలెన్స్ భద్రత మాదిరిగానే స్వచ్ఛత కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. డిసెంబర్ 1న స్వచ్ఛత ప్రతిజ్ఞ మార్చ్ పాస్ట్‌తో పఖ్వాడా ప్రారంభమైంది. అనంతరం పరిశుభ్రతపై అవగాహన పెంపొందించేందుకు పోస్టర్లు, బ్యానర్లు ప్రదర్శించబడ్డాయి. పఖ్వాడా కాలంలో కార్యాలయాలు, షాప్ ఫ్లోర్లు, క్రెచ్, పిల్లల పార్కులు, నాళాలు డ్రెయినేజీ వ్యవస్థల శుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. అలాగే స్క్రాప్ పదార్థాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు మరియు ఈ-వేస్ట్‌ను శాస్త్రీయంగా, వ్యవస్థబద్ధంగా నిర్మూలించారు. ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు అవగాహన కార్యక్రమాలు, వ్యర్థాల సేకరణ డ్రైవ్స్ సెమినార్‌ను నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మిధాని ప్లాంట్ మరియు టౌన్‌షిప్‌లో వృక్షారోపణ కార్యక్రమం నిర్వహించబడింది. సామాజిక భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు బీవీబీపీవీ పాఠశాలలో ఉద్యోగుల పిల్లల కోసం చిత్రలేఖనం వ్యాస రచనా పోటీలు నిర్వహించబడ్డాయి. అదనంగా టౌన్‌షిప్‌లో మస్కిటో నియంత్రణ కోసం ఫ్యూమిగేషన్ చేపట్టారు. స్వచ్ఛత పఖ్వాడా కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని ముద్రిత, ఎలక్ట్రానిక్ సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ. రమేష్, ఏజీఎం (హెచ్ఆర్) (భద్రత, ఈఎంఎస్, టీ అండ్ డీ ఇన్‌చార్జ్)బీ లెఫ్టినెంట్ కల్నల్ ఎన్. శేషగిరి రావు, డీజీఎం (భద్రత, ఈఎంఎస్, టీ అండ్ డీ)బీ డాక్టర్ బి. బాలాజీ, మేనేజర్ (హెచ్‌సీ, సీసీ)బీ రామచంద్ర బెహెరా, మేనేజర్ (ఈఎంఎస్)బీ నీనా సాహా, ఉపాధ్యాయిని, బీవీబీపీవీ పాఠశాలబీ విద్యార్థులు, శిక్షణార్థులు ఈఎంఎస్ విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛత పఖ్వాడా%-%2025 ద్వారా మిధాని శుభ్రమైన, పచ్చదనంతో కూడిన స్థిరమైన కార్యాలయ వాతావరణం దిశగా తన నిబద్ధతను మరొకసారి స్పష్టం చేస్తూ స్వచ్ఛ భారత్ మిషన్కు తన వంతు సహకారం అందించింది.

## అలర్జీని అందరికీ అంటిస్తున్న ప్రబుద్ధునికి ఐదు రోజులు శిక్ష



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తాను చెడ్డ కోతి వనమంతా చెడగొట్టినట్లు.. తనకున్న అలర్జీని అందరికీ అంటిస్తూ, పైశాచిక ఆనందం పొందుతున్న ప్రబుద్ధునికి నాంపల్లి కోర్టు ఐదు రోజులు శిక్ష, జరిమానా విధించింది. సోమవారం నారాయణగూడ ఇన్స్పెక్టర్ ఎం సైదేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. విటల్వాడి బస్తీ, మేల్కోటి జీహెచ్ఎంసి పార్కుకు ఆనుకొని కొన్ని సంవత్సరాలుగా పలువురు కూరగాయలు అమ్ముతున్నారు. వారిలో వసిక్ (38) అనబడే దుకాణదారుడు తనకు ఉన్న అలర్జీని కూరగాయలకు అంటిస్తూ.. వాటిని వినియోగదారులకు అమ్ముతున్నాడు. ఈ విషయాన్ని ఆ ప్రాంతంలో ఉన్న వ్యక్తులు గుర్తించి ఆ సంఘటనను వీడియో రూపంలో చిత్రీకరించారు. ఇటీవల ఈ వీడియో వైరల్ కావడంతో స్థానిక పోలీసులుగా తాము అప్రమత్తమై ప్రబుద్ధుడిని అరెస్టు చేసామన్నారు. సోమవారం కోర్టులో ప్రవేశపెట్టగా అతనికి ఐదు రోజులు జైలు శిక్ష, రూ . 2500 జరిమానా కోర్టు వారు విధించారన్నారు. అనంతరం అతనిని శిక్ష నిమిత్తం చర్లపల్లి జైలు కి తరలించినట్టు పేర్కొన్నారు. ప్రజలకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఘటనలకు ఎవరు పాల్పడ్డా సహించేది లేదని ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ వెల్లడించారు.

## ఘనంగా మధుయాష్కి గౌడ్ పుట్టినరోజు వేడుకలు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. హయత్ నగర్ లోని క్యాంప్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో లింగోజిగూడ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు మాధవ నగర్ కాలనీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్,మద్ది చైతన్య రెడ్డి, గజ్జి భాస్కర్,పల్లెల శ్రీనివాస్ రెడ్డి, మల్లికార్జున్ లు ఘనంగా శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ లో పాల్గొన్న విజయ రెడ్డి



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్‌బీ జూబ్లీహిల్స్ డివిజన్ లో గల దుర్గ భవాని నగర్, ఫిలింనగర్ లో ఈ. నాగేష్ గురు స్వామి నిర్వహించిన శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి 18వ మహాపడి పూజా కార్యక్రమంలో పాల్గొని శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు పొందిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే పి విజయ రెడ్డి తదితరులు.

## క్రియేటర్లను ఏకతాటిపైకి తెచ్చిన 'హైదరాబాద్ 'ఇన్‌స్టా మీట్



హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : నగరంలో క్రియేటర్ కమ్యూనిటీకి ప్రత్యేక గుర్తింపుగా నిలిచిన హైదరాబాద్ ఇన్‌స్టా మీట్ 8.0 విజయ వంతంగా నిర్వ హించి నట్లు నిర్వాహకులు సోమ వారం నగరంలో విడు దల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ హైదరాబాద్ ఫుడ్ డైరీస్ ద్వారా విస్తృత గుర్తింపు పొందిన ప్రముఖ ఫుడ్ ఇన్‌ఫ్లూయెన్సర్ మొహమ్మద్ జుబైర్ అలీ స్థాపించిన ఈ వేదిక, గత ఏడేళ్లుగా డిజిటల్ క్రియేటర్లకు బలమైన అనుసంధాన కేంద్రంగా మారిందని అన్నారు. ఈ ఏడాది ఎడిషన్‌ను నానక్‌రామ్‌గూడలోని బాబిలోన్ బ్రూవరీ, క్లబ్ వేదికగా నిర్వహించగా, 200 మందికిపైగా బ్లాగర్లు, ఇన్‌ఫ్లూయెన్సర్లు హాజరయ్యారని తెలిపారు. స్థానిక క్రియేటర్ కమ్యూనిటీని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో, హైదరాబాద్ ఇన్‌స్టా మీట్ భవిష్యత్తులోనూ ఇదే ఉత్సాహంతో ముందుకు సాగనుందని తెలిపారు.

## అక్రమ దుకాణాలను తొలగించిన జిహెచ్ఎంసి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : మేల్కోటి పార్కుకు ఆనుకొని, ఫుట్ పాత్ పై అక్రమంగా ఏర్పాటు చేసుకున్న కూరగాయల దుకాణాలను జిహెచ్ఎంసి అధికారులు సోమవారం తొలగించారు. స్థానికుల నేతలు, ఈ ప్రాంతవాసుల ఫిర్యాదు మేరకు కదిలిన జిహెచ్ఎంసి యంత్రాంగం, ఏ ఎం హెచ్ వో డాక్టర్ హేమలత తమ ఉద్యోగులతో కలిసి, స్థానిక పోలీసుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. గత కొన్నేళ్లుగా హిమాయత్ నగర్ డివిజన్, విటల్వాడి బస్తీ వాసులకు, పార్కుకు వచ్చే వాకర్స్ కు, వాహనదారులకు రోడ్డుపై ఏర్పాటు చేసిన ఈ దుకాణాలు ఎన్నో ఇబ్బందులను గురిచేస్తున్నాయి. స్థానిక నేతలు, బస్తీ వాసుల ఫిర్యాదు మేరకు ఎన్నో ఏళ్లుగా సాగుతున్న ఈ సమస్యకు జిహెచ్ఎంసి అధికారులు చెక్ పెట్టడం ఆ ప్రాంతవాసులకు సంతోషం కలిగించింది. పరిశుభ్రతను పాటించకపోవడం, నాణ్యతలేని కూరగాయలను విక్రయిస్తుండడంతో స్థానికులు జిహెచ్ఎంసి కి గత కొన్ని ఏండ్లుగా ఫిర్యాదు చేస్తున్నట్లుగా తెలిసింది. అక్రమ దుకాణాలను ఫిర్యాదు మేరకు తొలగించిన జిహెచ్ఎంసి అధికారులకు బస్తీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఇన్నేళ్లుగా ఓ ప్రముఖ రాజకీయ నాయకుని అండతో ఈ అక్రమ దుకాణాలు నడుస్తున్నాయని బస్తీ వాసులు తెలిపారు. కూల్చివేసిన దుకాణాలు మళ్లీ ఏర్పాటు చేయకుండా జిహెచ్ ఎంసి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కోరారు. ఎంతటి రాజకీయ ఒత్తిడులు వచ్చిన అధికారులు తల వంచొద్దని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.

## నెక్సస్ హైదరాబాద్ మాల్‌లో డిసెంబర్ 12 నుంచి 'ఎక్స్‌ట్రీమ్ రియాలిటీ' హైటెక్ వినోద అనుభూతి




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : కూకట్‌పల్లిలోని నెక్సస్ హైదరాబాద్ మాల్‌లో పండుగ సీజన్‌ను మరింత ఉత్సాహభరితంగా మార్చేందుకు 'ఎక్స్‌ట్రీమ్ రియాలిటీ' అనే అత్యాధునిక సాంకేతిక వినోద అనుభూతిని డిసెంబర్ పన్నెండో తేదీ నుంచి ప్రారంభించారు. భవిష్యత్ తరహా టెక్ డెకర్‌తో రూపొందించిన ఈ ప్రత్యేక అనుభవం అన్ని వయస్సుల సందర్శకులను ఆకట్టుకునేలా రూపుదిద్దుకుంది. చైనా నుంచి దిగుమతి చేసిన ఏడు ఇంటరాక్టివ్ గేమింగ్ ఆకర్షణలు ఈ ఎక్స్‌ట్రీమ్ రియాలిటీ ప్రత్యేకతగా నిలుస్తున్నాయి. హైపర్ గ్రిడ్, ప్యారాగ్లైడింగ్ అనుభూతి, హెూల్ ఇన్ ద వాల్, త్రీ సిక్స్టీ డిగ్రీ ఇమర్సివ్ రూమ్, డిజిటల్ స్వింగ్, లైటింగ్ టన్నెల్, బీట్ సేబర్ వీఆర్ గేమ్స్ ద్వారా వేగం, చురుకుదనం, వినోదం, వర్చువల్ ప్రపంచ అనుభూతిని ఒకేచోట అందిస్తున్నారు. ఈ ఎక్స్‌ట్రీమ్ రియాలిటీ పండుగ కాలమంతా టికెట్ విధానంలో అందుబాటులో ఉండనుందని మాల్ యాజమాన్యం తెలిపింది. కుటుంబాలు, యువత, సాంకేతికతపై ఆసక్తి ఉన్నవారికి ఇది ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందని పేర్కొన్నారు. ఆధునిక డిజైన్‌తో పాటు వినోదాన్ని మేళవించి సందర్శకులకు మరపురాని అనుభూతిని అందించడమే లక్ష్యమని వెల్లడించారు. ఇదే సమయంలో నెక్సస్ హైదరాబాద్ మాల్‌లో వింటర్, క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. డిసెంబర్ ఇరవై, ఇరవై ఒకటున గ్లోబల్ ఫుడ్ కార్నివల్, ఇరవై ఐదు అడుగుల క్రిస్మస్ చెట్టు, కేరల్స్, క్రిస్మస్ పరేడ్, శాంతాక్లాజ్ బహుమతులతో పాటు ఇరవై ఐదు నుంచి ఇరవై ఎనిమిది వరకు సీజన్ ఎండ్ సేల్ నిర్వహించనున్నారు. డిసెంబర్ ముప్పై ఒకటున సెలబ్రిటీ టాంబోలా, డీజే నైట్‌తో న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరగనున్నాయి.

## వినాయక్ నగర్‌గా నమోదైన వార్డు పేరును కాకతీయ నగర్‌గా మార్చాలి




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : వినాయక్ నగర్‌గా నమోదైన వార్డు పేరును కాకతీయ నగర్‌గా మార్చాలని ఆ కాలనీ వాసులు కోరారు. ఈ మేరకు సోమవారం వారు మల్కాజిగిరి సర్కిల్ ఉప కమిషనర్ జకియా సుల్తానాను కలిసి వినతిపత్రం సమర్పించా రు. ఈ సందర్భంగా కాకతీయ నగర్ వాసులు గుత్తి రాంచందర్, ఎన్.ప్రభాకర్ రెడ్డి, గోపాల్, సాయిసాగర్, వెంకటేష్ చారి, జోసఫ్, వెంకటే ష్ మాట్లాడుతూ ఇటీవల విడుదలైన వార్డు విభజనలో మా ప్రాంతాన్ని "వినాయక్ నగ ర్"గా నామకరణం చేశారని తెలిపారు. అయి తే వాస్తవానికి మా ప్రాంతంలో ఎక్కువ భాగం కాకతీయ నగర్ పరిధిలోనే ఉంటుందన్నారు. అసలు వినాయక్ నగర్ ప్రాంతం తాజా విభ జన ప్రకారం సఫిల్‌గూడ వార్డులోకి వస్తుం దని తెలిపారు. ఈ కారణంగా స్థానిక ప్రజల్లో గందరగోళం ఏర్పడే అవకాశం ఉందని, కావు న ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని, తాజా 187వ డివిజన్ ప్రకారం మా వార్డు పేరును "కాకతీయ నగర్"గా సవరించాలని వారు కోరారు.

## సత్కారం!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : స్వర మాధురి వ్యవస్థాపకులు సాయిపావని ఆధ్వర్యంలో త్యాగరాయ గానసభలో సినీ సంగీత విభావరి జరిగింది.జీవీ రమణా రెడ్డి కి స్వర మాధురి- బాలు పురస్కారాన్ని ప్రధానం చేసి ఘనంగా సత్కరించారు

# డీ లిమిటేషన్‌లో జరిగిన తప్పిదాలను వెంటనే సరిచేయాలి

## బిఆర్ఎస్ ప్రతినిధి బృందం నార్త్ జోన్ డిప్యూటీ మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం




సికింద్రాబాద్ మేజర్ న్యూస్ మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని మోండా, బన్సీలాల్ పేట, రాంగోపాల్ పేట, బేగంపేట డివిజన్ లకు చెందిన కార్పొరేటర్ లు, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు సోమవారం సికింద్రాబాద్ లోని డిసి డాకు నాయక్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఇటీవల జిహెచ్ఎంసి పరిధిలో చేపట్టిన డీ లిమిటేషన్ లో నూతన డివిజన్ ల ఏర్పాటు, ప్రస్తుతం ఉన్న డివిజన్ ల సరిహద్దుల గుర్తింపు అంతా తప్పుల తడకగా, గందరగోళం గా ఉందని డిసి కి వివరించారు. కొన్ని బస్తీలు, కాలనీలు రెండు మూడు డివిజన్ లలో విలీనం చేశారని, దీనివలన తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు, ప్రజల అభిప్రాయాల మేరకు డివిజన్ ల విభజన చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో బన్సీలాల్ పేట కార్పొరేటర్ కుర్మ హేమలత, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, పద్మారావు నగర్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు ఆకుల హరికృష్ణ, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, వెంకటేషన్ రాజు, శ్రీనివాస్ గౌడ్, తలసాని స్కైలాబ్ యాదవ్, శ్రీహరి, లక్ష్మీపతి, నాగులు, కిషోర్, ఏసూరి మహేష్, ఆంజనేయులు, ప్రేమ్, శ్రీకాంత్ రెడ్డి,

# రెనోవా హాస్పిటల్‌లో కోరి రోబోటిక్ సర్జికల్ సిస్టం

## ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే తలసాని

అమీర్ పేట,మేజర్ న్యూస్:మిడ్ లెవల్ హాస్పిటల్స్ విభాగంలో మొట్టమొదటిసారి కోరి రోబోటిక్ సర్జికల్ సిస్టం సేవలను ప్రారంభించినట్లు సనత్ నగర్ డివిజనులోని రెనోవా హాస్పిటల్ వారు వెల్లడించారు.అందుకు సంబంధించిన ప్రారంభోత్సవాన్ని సోమవారం నిర్వహించారు.ఈ ప్రారంభోత్సవానికి మాజీ మంత్రి, సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్య ఆహ్వానితులుగా హాజరయ్యారు.రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఫౌండర్ అండ్ సీఈఓ శ్రీధర్ పెద్దిరెడ్డితో కలిసి లాంఛనంగా సిస్టంను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తొలిసారిగా మిడ్ లెవల్ హాస్పిటల్లో కోరి రోబోటిక్ సిస్టంను సనత్ నగర్ లోని రెనోవా హాస్పిటల్స్ లో ప్రారంభించడం నిజంగా గర్వకారణం అన్నారు.ఆధునిక సాంకేతికతను, అధునాతన వైద్య సేవలను ప్రాంతవాసులకు చేరువ చేస్తున్నందుకు నిర్వాహకులకు అభినందించారు.పెట్టుబడిని రాబట్టుకోవడంలో కాకుండా ప్రజాసేవపై ఎక్కువ దృష్టి పెట్టే సంస్థల్లో రెనోవా గ్రూప్ ఒకటని ప్రశంసించారు.భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని ఆకాంక్షించారు.అనంతరం రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఫౌండర్ అండ్ సీఈఓ శ్రీ శ్రీధర్ పెద్దిరెడ్డి మాట్లాడుతూ ప్రాంతం, ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా అందరికీ ఆరోగ్య సంరక్షణలో అత్యుత్తమ సేవలను అందించడమే రెనోవా గ్రూప్ లక్ష్యం అని ప్రకటించారు.లక్ష్యాన్ని కొనసాగించడానికి తమ అన్ని మల్టీస్పెషాలిటీ ఆసుపత్రులలో రోబోటిక్ సేవలను ఆవిష్కరిస్తున్నామని ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు.అద్భుతమైన వైద్య బృందం, అధునాతన సాంకేతికతతో తమ రోగి సంరక్షణ సేవలు ప్రపంచంలోని అత్యుత్తమ సేవలకు ధీటుగా ఉన్నాయని విశ్వసిస్తున్నామని ప్రకటించారు.అనంతరం హాస్పిటల్స్ చీఫ్ అర్థోపెడిక్ అండ్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ విభాగం హెచ్ఓడీ, సర్జన్ డాక్టర్ రాధాకృష్ణ రావు సాగి మాట్లాడుతూ సనత్ నగర్ లోని తమ హాస్పిటల్లో




నిపుణులైన వైద్యులు అత్యుత్తమ సేవలు అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు.మిడ్ లెవల్ హాస్పిటల్స్ లో తొలిసారి కోరి రోబోటిక్ సర్జికల్ సిస్టం తీసుకురావడం తమకెంతో గర్వకారణమని అభివర్ణించారు.జాయింట్ రీప్లేస్మెంట్ కు సంబంధించి ఎలాంటి క్లిష్టమైన ఆపరేషన్ అయినా ఇది చేయగలదని కుండ బద్దలు కొట్టారు.అర్థోపెడిక్స్ సమస్యలతో వచ్చే రోగులు పూర్తి స్వస్థతతో,నమ్మకంతో ఇంటికి తిరిగి వెళ్లవచ్చని హామీనిచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులుగా బాలానగర్ ఏసీపీ పింగిలి నరేశ్ రెడ్డి,సనత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కొలన్ లక్ష్మి బాల్ రెడ్డి, సనత్ నగర్ సీఐ కె.శ్రీనివాసులు,ఎస్ఐ అబ్దుల్,బిజెపి సీనియర్ నాయకుడు లింగంపల్లి నర్సింగ రావు,ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ పి.నీలిమ, డాక్టర్ రాజేష్ బొల్లం హాజయ్యారు.రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ సీఓఓ రవీంద్రనాథ్ గరగ,సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఖాజా జహీర్ అహ్మద్,సెంటర్ హెడ్ సాయిబాబా,వైద్యులు, పారామెడికల్ సిబ్బంది,అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

# ఇంటింటా ఇంకుడు గుంత ఉంటే.. 'కృష్ణా ఫేజ్-4' అక్కర్లేదు!

- వచ్చే వారం నుంచే జలమండలి '100 రోజుల యాక్షన్ ప్లాన్'.. 300 గజాల స్థలం ఉంటే గుంత తప్పనిసరి
- భూగర్భ జలాల పెంపునకు ప్రత్యేక డ్రైవ్
- నగరంలో 25 వేల గృహాల్లో ఇంకుడు గుంతలే లక్ష్యం
- మాదాపూర్‌లో 'ఇంజెక్షన్ బోర్ వెల్' విధానాన్ని పరిశీలించిన ఎండీ అశోక్ రెడ్డి



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): నగరంలో ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుని, వృథాగా పోతున్న వర్షపు నీటిని భూగర్భంలోకి మళ్ళిస్తే.. భవిష్యత్తులో కృష్ణా నాలుగో దశ (ఫేజ్-4) వంటి భారీ తాగునీటి ప్రాజెక్టుల అవసరమే ఉండదని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి స్పష్టం చేశారు. నగరంలో అడుగంటిపోతున్న భూగర్భ జలాలను పెంచడమే లక్ష్యంగా వచ్చే వారం నుంచి '100 రోజుల ప్రత్యేక యాక్షన్ ప్లాన్'ను అమలు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు.ఈ బృహత్తర ప్రణాళికలో భాగంగా సోమవారం ఎండీ అశోక్ రెడ్డి అధికారులతో కలిసి మాదాపూర్‌లోని కాకతీయ హిల్స్‌లో పర్యటించారు. అక్కడ 15 ఫ్లాట్లు ఉన్న ఓ అపార్ట్‌మెంట్ వాసులు స్వచ్ఛందంగా 'ఇంజెక్షన్ బోర్ వెల్' విధానాన్ని ఏర్పాటు చేసుకుని నీటి సమస్యను అధిగమించడాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కాంక్రీట్ జంగిల్‌గా మారుతున్న నగరంలో ఇలాంటి చర్యలు ఆదర్శనీయమని కొనియాడారు.సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఓఆర్ఆర్ లోపల భూగర్భ జలాలను రీచార్జ్ చేయడానికి జలమండలి ఈ యాక్షన్ ప్లాన్ రూపొందించింది. నిబంధన: 200 గజాల స్థలం ఉన్న ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత అవసరం కాగా, 300 గజాలకు పైగా విస్తీర్ణం ఉన్న ప్రతి ప్రాంగణంలో ఇంకుడు గుంత నిర్మాణం తప్పనిసరి. నగరంలో ఏటా సగటున 85-89 సెం.మీ వర్షపాతం నమోదవుతున్నా, కేవలం 1 శాతంలోపే నీరు భూమిలోకి ఇంకుతోంది. మిగిలినదంతా వరదగా మారి మూసీలో కలుస్తోంది. సర్వే: ఎక్కువ ట్యాంకర్లు (నెలకు 20 కంటే ఎక్కువ) బుక్ చేసుకుంటున్న 40,209 నివాసాలపై సర్వే చేయగా, 17,384 చోట్ల ఇంకుడు గుంతలు లేనట్లు తేలింది. వీరికి నోటీసులు జారీ చేశారు. వచ్చే మార్చి నాటికి మరో 25 వేల గృహాల్లో గుంతలు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.నగర అవసరాల కోసం సుదూర ప్రాంతాల నుంచి నీటిని తరలించడానికి కోట్లాది రూపాయలు ఖర్చవుతున్నాయి. అయితే, ఇంకుడు గుంతల ద్వారా 5 నుంచి 10 టీఎంసీల నీటిని భూగర్భంలోకి చేర్చగలిగితే, సీజన్‌తో సంబంధం లేకుండా బోర్లలో నీరు అందుబాటులో ఉంటుందని, తద్వారా ట్యాంకర్ల డిమాండ్ తగ్గుతుందని ఎండీ వివరించారు. నిరుపయోగంగా ఉన్న బోరు బావులను హార్వెస్టింగ్ పిట్‌లుగా మార్చాలని, కమ్యూనిటీ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. **జలమండలికి జాతీయ పురస్కారం:** జల సంరక్షణలో జలమండలి చేస్తున్న కృషికి గాను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 'జల్ సంచయ్ జన భాగిదారి 1.0' అవార్డును ఎండీ అశోక్ రెడ్డి ఇటీవల ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అందుకున్నారు. ఈ అవార్డు కింద రూ.2 కోట్ల ప్రోత్సాహకం లభించింది.ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతల నిర్మాణాన్ని సామాజిక బాధ్యతగా స్వీకరించి, జలమండలి చేపట్టిన ఈ మహాయజ్ఞంలో భాగస్వాములు కావాలని ఎండీ అశోక్ రెడ్డి పిలుపునిచ్చారు.

# అక్కడ ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయండి

## జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ అడిషనల్ కమిషనర్‌కు కాంగ్రెస్ నేతల వినతి



చార్మినార్, మేజర్ న్యూస్: బహదూర్పుర నియోజకవర్గం, దూద బౌలి ఉందా బజార్ లోని శివాజీ ప్లే గ్రౌండ్, కిషన్ బాగ్ డివిజన్ లోని బహదూర్పుర హౌసింగ్ బోర్డు కాలనీ లోగల జీహెచ్ఎంసీ ప్లే గ్రౌండ్ లకు ప్రహరీ గోడలను నిర్మించి అందులో ఓపెన్ జిమ్ ని ఏర్పాటు చెయ్యాలని జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ అడిషనల్ కమీషనర్ కె. మంగతుయారును కాంగ్రెస్ నేతలు కోరారు. ఈ మేరకు సోమవారంనాడు జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో స్పోర్ట్స్ అడినల్ కమీషనర్ ను కలసి బహదూర్ పురా కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ పులిపాటి రాజేశ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మీర్ మహమ్మద్ అలీ, అడ్వకేట్ జకీర్ హుస్సేన్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కమీషనర్ స్పందిస్తూ మొఘల్ పుర తక్షణమే కావాల్సిన సామాగ్రిని అందించాల్సిందిగా స్పోర్ట్స్ ఇన్స్ట్రక్టర్ రావుఫ్ ను ఆదేశించారు.

## తెలుగు చిత్ర పరిశ్రమలో చెరగని ముద్ర బాపు రమణ



సురేంద్ర భారతి, మేజర్ న్యూస్ 15 : తెలుగు చిత్ర పరిశ్రమలో చెరగని ముద్ర బాపు రమణ అని తెలంగాణ ప్రభుత్వం పూర్వ సలహాదారుడు డాక్టర్ కె.వి.రమణ చారి అన్నారు. పద్మశ్రీ బాపు పుట్టిన రోజు సందర్భంగా బాపురమణ పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం బాపు రమణ అకాడమీ(ఆత్రేయపురం) ఆధ్వర్యంలో సురవరం ప్రతాపరెడ్డి విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ పూర్వ సలహాదారుడు డాక్టర్ కె.వి.రమణ చారి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బాపు దర్శకత్వం వహించి విజయవంతమైన అనేక సినిమాలకు రమణ కథ, మాటలు, స్క్రీన్‌ప్లే అందించారని తెలిపారు.తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతికగా బాపూ రమణ నిలుస్తారన్నారు. ఇరువురు చిత్ర పరిశ్రమకు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం ప్రముఖ కార్టూనిస్టుసుభానికి రమణ పురస్కారంతో పాటు ప్రముఖ కవి జొన్నవిత్తుల రామలింగేశ్వర రావుకు బాపు పురస్కారాన్ని ప్రధానం చేశారు. ప్రముఖ నటులు, నిర్మాత, మాజీ పార్లమెంటు సభ్యుడు మాగంటి మురళీమోహన్ కు జీవిత సాఫల్య పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రముఖ కార్టూనిస్ట్ సుభాని కార్టూన్ పుస్తకం, కార్టూనిస్టు రామకృష్ణ ఫౌండేషన్ రూపొందించిన బొమ్మన్ కార్టూన్లు పుస్తకాలను ఆవిష్కరించారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# మల్కాజిగిరిలో డీ లిమిటేషన్ సక్రమంగా చేపట్టాలి: జై శ్రీ రాంకిరణ్




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో డిలిమిటేషన్ సక్రమంగా చేపట్టాలని బీజేపీ ఓబీసీ మోర్చా మల్కాజి గిరి కన్వీనర్ జై శ్రీ రాంకిరణ్ కోరారు. జీహె చ్ఎంసీ లో డివిజన్ ల పునర్విభజన, కొత్త డివిజన్ ల ఏర్పాటులో మల్కాజిగిరి సర్కిల్ అధికారులు,అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తోందనో ఇకనైనా పారదర్శకంగా పని చేయాలని ఆయన సూచించారు. దీనిపై తమ పార్టీ తరుపున అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ సోమవారం ఆయన మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జై శ్రీ రాంకిరణ్ మాట్లాడుతూ మల్కాజిగిరిలో డివిజన్ల విభజన అధికారులు తమ ఇష్టా రీతిగా చేసి చేతులు దులుపుకొన్నారని విమర్శించారు. అసలు ఏ ప్రాతిపదికన అధికారులు డివిజన్ లు విభజించారో తెలియక ప్రజలు తలగొక్కుంటున్నారని తెలిపారు. 40 వేలం జనాభా లేని మల్కాజిగిరి డివిజన్ ను నాలుగు ముక్కలు చేసి వేర్వేరు డివిజన్ లలో కలిపారన్నారు. 55 వేలపైగా జనాభా ఉన్న మౌలాలి, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ లను వీసమెత్తు విడదీయకుండా అలాగే ఉంచారని , ఓ వర్గం ఓట్లతో గెలవాలని అధికార కాంగ్రెస్ పార్టీ కుయుక్తులకు, వత్తిడికి మల్కాజిగిరి సర్కిల్ అధికారులు మద్దతు పలకడం సిగ్గుచేటు అన్నారు.మౌలాలిలోని సంతోషిమా నగర్ కు చెందిన ఓట్లు , వినాయక్ నగర్ డివిజన్ లో కలిపారని, అతి పెద్ద స్లమ్ ఏరియా వినాయక్ నగర్ ను,వినాయక్ నగర్ డివిజన్ నుంచి తొలగించి సఫిల్ గూడ డివిజన్ లో కలపడంలో రాజకీయ పరామార్థం ఏంటో అధికారులు ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇకనైనా ప్రజల నుంచి వస్తున్న తీవ్ర విమర్శలు, అభ్యంతరా లు, సూచనలను పరిగణనలోకి తీసుకుని తమ తప్పులను సవరించుకుని డివిజన్ ల విభజన , కొత్త డివిజన్ ల ఏర్పాటు, డివిజన్ ల పేర్లు పెట్టాలని కిరణ్ కోరారు.

# డీ లిమిటేషన్ పేరిట కాలనీలను విభజించడం సరికాదు

## -బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి

సనత్ నగర్,మేజర్ న్యూస్:డీ లిమిటేషన్ పేరిట సనత్ నగర్ డివిజనులోని కాలనీలను విభజించడం సరికాదని బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి అన్నారు.జిహెచ్ఎంసీ డి లిమిటేషన్ వల్ల సనత్ నగర్ వాసులకు కలుగుతున్న నష్టాన్ని తెలియజేసేందుకు జిహెచ్ఎంసీ ఖైరతాబాద్ సర్కిల్ కార్యాలయానికి సోమవారం వెళ్లారు.అక్కడున్న ప్రత్యేకాధికారికి మెమొరండం అందజేశారు. ఈ సందర్భంగా కొలను బాల్ రెడ్డి మాట్లాడుతూ డీ లిమిటేషన్ అశాస్త్రీయంగా జరుగుతోందన్నారు.దాని వల్ల కాలనీలవాసులు ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు.తొలి నుంచి ఒకే డివిజనులో ఉన్న కాలనీ ఇప్పుడు వేరే డివిజనుగా మారడం పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు.ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా డివిజన్ల విభజన చేయడం సబబుకాదన్నారు.క్షేత్ర స్థాయిలో అధికారులు పర్యటించి,వాస్తవాలను గ్రహించాలన్నారు.ప్రజాభిప్రాయానికి ప్రాధాన్యం ఇస్తూ డీ లిమిటేషన్ చేపట్టాలని కోరారు.కార్పొరేటర్ సీట్లు 300లకు పెరగడం సంతోషపడే విషయమే అయినా..వాటి పునర్విభజన సరిగ్గా జరగడం లేదని




అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సనత్ నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి పుట్టల శేఖర్,సీనియర్ నాయకులు అనంత రెడ్డి,మీర్జా ఖలీల్ బేగ్, ఇబ్రహీం,పోతురాజు కుమార్,జమీర్ బేగ్, అబ్రార్ తదితరులున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలి-జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలని



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి తరలివచ్చిన ప్రజలు, తమ ఆర్జీలను అందజేసిన వాటికి సంబంధిత అధికారులు వెంటనే స్పందించి,వాటిని పరిష్కరించేదిశగా కృషి చేయాలని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలని అధికారులను సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఈ. వెంకటాచారితోకల్సి జిల్లా అదనపు కలెక్టర్ నేరుగా ప్రజలనుంచి ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన దరఖాస్తులను జిల్లా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజావాణి ముఖ్య ఉద్దేశ్యమని,విన్నపాలను వెంటనే పరిష్కరించాలని ఆయన సూచించారు. జిల్లాలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్‌లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి,త్వరితగతిన పరిష్కరించి, పెండింగ్ లేకుండా చూడాలని ఆయన పేర్కొన్నారు. ప్రజా భవన్‌లో నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ ద్వారా వచ్చిన దరఖాస్తుల పురోగతిపై ఆయన సమీక్షించారు. పెండింగ్‌లోఉన్న ఆర్జీలపై జాప్యం లేకుండా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి,త్వరగా పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజావాణిలో మొత్తం 390 ఆర్జీలను ప్రజలనుంచి స్వీకరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఓ. డా. సురేందర్, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డి. రమేష్,డి.డి.ఈ.ఓ. ఆర్. రోహిణి, దివ్యాంగులల శాఖ ఏ.డి. రాజేందర్,జిల్లా సంక్షేమ శాఖ అధికారులు జి. ఆశన్న, కోటాజీ,ఇలియాస్ అహ్మద్, జిల్లా పరిశ్రమల శాఖ జి.ఎం. ప్రవీణ్‌కుమార్,జిల్లా సర్వే అధికారి శ్రీరామ్,జిల్లా కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ విజయలక్ష్మితోపాటు వివిధ శాఖల జిల్లా అధికారులు,ఆర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురంలో ఘనంగా మధుయాష్కి గౌడ్ పుట్టినరోజు వేడుకలు

## ఓల్డేజ్ హోమ్‌లో ఉచిత వైద్య శిబిరం - వృద్దులకు దుప్పట్లు పంపిణీ

## కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిన నేలపాటి రామారావు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃటి. పిసిసి ప్రచార కమిటి చైర్మన్, మాజీ ఎంపి మధు యాష్కి గౌడ్ పుటిన రోజును పురస్కరించుకొని వనస్థలిపురం డివిజన్ పరిధిలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్బంగా వనస్థలిపురంలోని రెడీ టు సర్వ్ ఓల్డేజ్ హోమ్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం వృద్దులకు దుప్పట్లు పంపణీ చేశారు. ఈ సందర్బంగా హైదరాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర్ నేలపాటి రామారావు వృద్దాశ్రమంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నేలపాటి రామారావు, స్వర్ణమాధవి, సాయికిరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఆర్ నగర్ డివిజన్‌కు బల్కంపేట్ పేరు పెట్టాలి

## బిఆర్ఎస్ నేతల వినతి




అమీర్ పేట,మేజర్ న్యూస్:జిహెచ్ఎంసీ డీ లిమిటేషన్ లో భాగంగా ఏర్పాటు చేయదలచిన ఎస్ఆర్ నగర్ డివిజనుకు బల్కంపేట పేరు పెట్టాలని అమీర్ పేట డివిజన్ బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.నియోజకవర్గం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు జిహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోన్ అధికారులను సోమవారం కలిశారు.అస్తవ్యస్తంగా,గందరగోళంగా బస్తీలు,కాలనీలను ముసాయిదాలో విభజించారని పేర్కొంటూ వినతి పత్రం ఇచ్చారు.ప్రధానంగా బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానానికి ఎంతో ప్రాధాన్యం ఉందన్నారు.దేవాలయం అంతటి ప్రాశస్త్యం ఉన్న ప్రాంత పేరును డివిజన్ కు పెట్టకపోవడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు.గతంలో మాదిరి బల్కంపేట డివిజన్ ఏర్పాటు చేయాలని జిహెచ్ఎంసీ అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి,డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు ఎం.హన్మంత రావు,సీనియర్ నాయకులు దాడి ప్రవీణ్ రెడ్డి,వి.కరుణాకర్ రెడ్డి,వనం శ్రీనివాస్,కట్ట బలరాం,సుమిత్ సింగ్,శేఖర్, లక్ష్మణ్,నరేందర్ రెడ్డి తదితరులున్నారు.

# ప్రజా ప్రకటన

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతన కూతురు స్వాతిరావు ఆస్థిపత్రాలు డిసెంబర్ 1వ తేదీన నా నివాసం శారదానగర్ నుంచి వనస్థలిపురంలోని జీరాక్స్ సెంటర్‌కు వెలుతుండగా మార్గ మధ్యలో ఎక్కడో పడిపోయాయి. దొరికిన వారు అందజేయాలని వనస్థలిపురం శారదానగర్ వాసి రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి ఎన్.వి.నర్సింహ్మారావు వేడుకుంటున్నారు. పడిపోయిన తన కూతురు స్వాతిరావు డాక్యుమెంట్స్ సంఖ్య 5158/2024, తేదీ 22-07-2024 ద్వారా అధీకృత ప్రతినిధి (జి.పి.ఎ ) నా కూతురు యన్. స్వాతి రావు ప్లాట్ నెంబర్ 142, విస్తీర్ణం 100 గజాలకు సంపూర్ణ హక్కుదారు అని, భూమి సర్వే నెంబర్ 17అ, 17ఆ, 27అ, 27ఆ, జూకల్ గ్రామ పంచాయితి, శంషాబాద్ మండలం, రంగారెడ్డి జిల్లా డాక్యుమెంట్ సంఖ్య 3526 శంషాబాద్ సబ్ రిజిస్ట్రేషన్ అని, ఈ డాక్యుమెంట్ ఏ విధమైన తనఖాలో లేదని, డాక్యుమెంట్ ఎవరికైనా దొరికినట్లుయితే శారదానగర్‌లోని ప్లాట్ నెంబర 6, హౌజ్ నెంబర్ 5-4-1551/3, రోడ్ నెంబర్ 16లో అందజేయాలని ఈసందర్బంగా నరసింహారావు కోరారు.

# కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన టాస్క ప్రతినిధులు

## డే కేర్ సెంటర్ కోసం భూమి కేటాయించాలని వినతి

## సానుకూలంగా స్పందించిన కార్పోరేటర్ లచ్చిరెడ్డి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃటాస్క రంగారెడ్డి జిల్లా కమిటి డే కేర్ సెంటర్ కోసం భూమి కెటాయించాలని కోరుతు టాస్క ప్రతినిధులు సోమవారం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని కలిసి విన్నవించారు. సానుకూలంగా స్పందించిన కార్పోరేటర్ టాస్క సభ్యుల అభ్యర్ధన మేరకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పి. ప్రతాప్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రామ్మూర్తి, రామచంద్రరావు, రాముడ్డి, కృష్ణారెడ్డి, బస్వరాజు, సింగిరెడ్డి సుధాకర్‌రెడ్డి, ఓబులేసు యాదవ్, అమరేందర్‌రెడ్డి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ అదాలత్‌ను నిర్వహించిన దక్షిణ మధ్య రైల్వే

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో పెన్షన్ అదాలత్-2025 సికింద్రాబాద్‌లోని దక్షిణ మధ్య రైల్వే ప్రధాన కార్యాలయమైన రైలు నిలయంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ,దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ ఫైనాన్షియల్ అడ్వైజర్ హేమ సునీత, దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నిర్మలా రాజారాం, దక్షిణ మధ్య రైల్వే చీఫ్ పర్సనల్ ఆఫీసర్(అడ్మిన్) జి.ఆర్.ఎస్.రావు, ఇతర సీనియర్ రైల్వే అధికారులు, గుర్తింపు పొందిన కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ పెన్షన్ అదాలత్- 2025 పదవీ విరమణ చేసిన ఉద్యోగుల ఫిర్యాదులను పరిష్కరించడానికి నిర్వహించబడుతుంది. ఇది పెన్షనర్ సంక్షేమం పట్ల దాని నిరంతర నిబద్ధతను ప్రదర్శిస్తుంది. అదే సమయంలో, జోన్‌లోని ఆరు డివిజన్లు అనగా సికింద్రాబాద్ , హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు , గుంటూరు, నాందేడ్, వర్క్ షాప్‌లు, ఇతర యూనిట్లు విశ్రాంత రైల్వే ఉద్యోగుల ఫిర్యాదులను పరిష్కరించేందుకు వారి వారి ప్రాంగణంలో వేర్వేరుగా పెన్షన్ అదాలత్ ను నిర్వహించాయి. ప్రస్తుత క్యాలెండర్ సంవత్సరంలో మొత్తం 371 కేసులు నమోదయ్యాయి, వాటిలో 361 పరిష్కరించబడ్డాయి తద్వారా 97 శాతం పెండింగ్ కేసులను పరిష్కారించబడ్డాయి. వీటిలో బ్యాంకులతో సమన్వయం, దక్షిణ మధ్య రైల్వే వ్యాప్తంగా డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ ప్రచారాలు, ముఖ్యంగా పెన్షన్ పేమెంట్ ఆర్డర్ (పి.పి.ఓ) ల




సవరణ, 6618 పి.పి.ఓ ల కు సంబందించి నోషనల్ ఇంక్రిమెంట్‌లో (98శాతం) అర్హత గల కేసులకు సంబందించిన కేసుల పరిష్కారం, పెన్షనర్లు, వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు మొత్తంగా 70884 ఉమీద్ కార్డుల జారీ వంటి చురుకైన చర్యలు సజావుగా చేపట్ట బడినాయి. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ పెన్షనర్ల ఆరోగ్యం బాగుండాలని ఆకాంక్షించారు. పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరిస్తా మని పెన్షనర్లకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ మాట్లాడుతూ జోన్ పలు అంశాల్లో శరవేగంగా అభివృద్ధి చెందు తోందని, జోన్ లోని పింఛన్‌దారులు కూడా ప్రగతి లో భాగస్వాములు అవుతున్నారని అన్నారు. పెండిం గ్‌లో ఉన్న సమస్యల సామరస్య పూర్వక పరిష్కారం కోసం ఈ వేదికను ఉపయోగించుకోవాలని సంజయ్ కుమార్ శ్రీవాస్తవ పెన్షనర్లకు సూచిం చారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్యను భారీగా తగ్గించడం ద్వారా పెన్షనర్ల సమస్యలు, ఫిర్యాదులను పరిష్కరించడం లో పర్సనల్ మరియు అకౌంట్స్ డిపార్ట్‌మెంట్ల సిబ్బంది చేసిన కృషిని గుర్తించి అభినందించారు. జనరల్ మేనేజర్ పింఛనుదారుల, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యం బాగుండాలని ఆకాంక్షించారు. పెండింగ్‌లో ఉన్న ఏవైనా ఫిర్యాదులను అధిక ప్రాధాన్యతతో త్వరగా పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారుతరువాత చీఫ్ పర్సనల్ ఆఫీసర్ సిద్దార్థ కటి పెన్షనర్ల ఫిర్యాదులను అధికారుల దృష్టికి తీసుకువచ్చినందుకు రైల్వేపెన్షనర్స్ ఫెడరేషన్, అసోసియేషన్ల ప్రతినిధులను అభినందించారు. పింఛను అదాలత్ నిర్వహించడం కేవలం పింఛను సంబంధిత ఫిర్యాదులకే కాకుండా ఇతర సమస్యలకు కూడా ఉపయోగపడుతుందన్నారు.

పెన్షన్ అదాలత్‌కు పెద్దఎత్తున హాజరైన రిటైర్డ్ ఉద్యోగులు తమ సమస్యలను అధికారులతో ప్రస్తావించారు. ఈ సంధర్భంగా పింఛనుదారులు భవిష్యత్తులో ఏవైనా ఫిర్యాదులు వస్తే వాటిని వెంటనే తెలియజేయాలని తద్వారా సమస్యలను సత్వరమే పరిష్కరించడానికి అవకాశం కలుగుతోందని అధికారులు తెలియజేశారు. సమస్యల పరిష్కారంలో దక్షిణ మధ్య రైల్వే అధికారులు చేస్తున్న కృషిని విశ్రాంత రైల్వే ఉద్యోగులు అభినందించారు. పెన్షన్ అదాలత్ సమయంలో మొత్తం 93 కేసులు స్వీకరించ డమైనది. వాటిని త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుంది .

# మధుయాష్కికి ఐనాల వినయ్ పటేల్ శుభాకాంక్షలు



వనస్థలిపురం, మేజర్‌న్యూస్: టి. పిసిసి ప్రచార కమిటి చైర్మన్, మాజీ ఎంపి మధు యాష్కి గౌడ్ పుట్టిన రోజును పురస్కరించుకొని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర నాయకులు ఐనాల వినయ్ పటేల్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వినయ్ పటేల్ శాంతికి సంకేతమైన పావురాలను యాష్కికి అందజేసి గాలిలోకి వదిలారు. అనంతరం యాష్కి చేత కేక్ కట్ చేయించిన వినయ్ పటేల్ అభిమానులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

# మధుయాష్కికి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ దంపతుల శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్:టి.పిసిసి ప్రచార కమిటి చైర్మన్, మాజీ ఎంపి మధు యాష్కి గౌడ్ పుట్టిన రోజును పురస్కరించుకొని హయత్‌నగర్‌లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్నరా మ్మోహన్‌గౌడ్‌లు కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యాష్కి గౌడ్‌కు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు ముద్దగౌని మనీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే తొలి స్వతంత్ర సహ నైపుణ్య కేంద్రం హైదరాబాద్‌లో ప్రారంభం



సోమాజిగూడ/మేజర్ న్యూస్:భారతదేశ ఆరోగ్య రంగంలో మానవ వనరుల నైపుణ్యాభివృద్ధికి ఒక చారిత్రక మైలురాయిగా, దేశంలోనే తొలి స్వతంత్ర సహ నైపుణ్య కేంద్రం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ఎబెక్‌మెడ్ సంస్థ, భారతదేశ ఆరోగ్య సేవలందించే సంస్థల సంఘం సహకారంతో ఈ అత్యాధునిక శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఈ కేంద్రాన్ని భారతదేశ ఆరోగ్య సేవలందించే సంస్థల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ గిర్ధర్ జ్యానీ సోమవారం ఉదయం పంజాగుట్టలో వర్చువల్ విధానంలో అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పీవీఆర్ఐ కంటి ఆసుపత్రుల సమూహం అధ్యక్షుడు ఆర్. గోవింద్ హరి శిక్షణ అనుభవ గదులను ప్రారంభించగా, కాంటినెంటల్ ఆసుపత్రుల నిర్వాహక అధిపతి రఘునాథ్ రెడ్డి సమక్షంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతదేశ ఆరోగ్య సేవలందించే సంస్థల సంఘం ఉప ప్రధాన కార్యదర్శి డాక్టర్ సునిల్ ఖేతర్‌పాల్, ప్రణాం ఆసుపత్రుల సమూహ ప్రధాన నిర్వాహక అధికారి డాక్టర్ అన్నీ ఠాకూర్, రెయిన్‌బో బాలల ఆసుపత్రుల సమూహ వైద్య అధిపతి డాక్టర్ ప్రశాంత్, కేర్ ఆసుపత్రుల ప్రాంతీయ కార్యకలాపాల అధికారి శ్రీ బిజు నాయర్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఆరోగ్య రంగానికి నర్సింగ్ వ్యవస్థే వెన్నెముక

ఈ సందర్భంగా డాక్టర్ గిర్ధర్ జ్యానీ మాట్లాడుతూ, హైదరాబాద్ నగరంలో వంద పడకలకు పైగా కలిగిన సుమారు నూట ఇరవై ఆరు ప్రైవేట్ ఆసుపత్రులు ఉన్నాయని తెలిపారు. చిన్న ఆసుపత్రులను కలుపుకొని నగరంలో మొత్తం పడకల సంఖ్య సుమారు పన్నెండు వేల వరకు ఉందని పేర్కొన్నారు. ఆరోగ్య వ్యవస్థకు నర్సింగ్ సేవలు వెన్నెముక లాంటివని, రోగుల భద్రతలో నర్సులు అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.

నైపుణ్య లోటును తీర్చడమే ప్రధాన లక్ష్యం

ఎబెక్‌మెడ్ సంస్థ నిర్వహణాధిపతి జి. శ్రీకాంతన్ మాట్లాడుతూ, తాము ఆసుపత్రులకు నైపుణ్య భాగస్వాములుగా పనిచేస్తున్నామని తెలిపారు. రెండువేల నాలుగు వందల మంది విద్యార్థులతో నిర్వహించిన నైపుణ్య పోటీ కార్యక్రమం సహా తమ పరిశోధనలో, చదువు పూర్తి చేస్తున్న అనేకమంది విద్యార్థుల్లో అవసరమైన ప్రాక్టికల్ నైపుణ్యాలు లోటుగా ఉన్నట్టు గుర్తించామని చెప్పారు. అందుకే ప్రత్యేక శిక్షణ భాగస్వామ్యం అవసరమని స్పష్టమైందని, ఆత్మవిశ్వాసం మరియు నైపుణ్యం రెండూ సమానంగా అవసరమని ఆయన వివరించారు.

భారతదేశంలో సుమారు మూడు వేల నర్సింగ్ కళాశాలలు ఉండగా, ప్రతి సంవత్సరం దాదాపు రెండు లక్షల మంది నర్సింగ్ విద్యార్థులు చదువు పూర్తి చేస్తున్నారని తెలిపారు. ఉద్యోగానికి సిద్ధంగా ఉండే నర్సింగ్ బృందాన్ని రూపొందించాలంటే నైపుణ్యాభివృద్ధి తప్పనిసరి అని అన్నారు.

నాణ్యత ప్రమాణాలకు అనుగుణమైన శిక్షణ

హైదరాబాద్ నగరంలో రెండువందల తొంభై ఏడు నాణ్యత గుర్తింపు పొందిన ఆసుపత్రులు ఉన్నాయని పేర్కొంటూ, ఈ శిక్షణ కేంద్రం అందించే సేవలకు విస్తృతమైన డిమాండ్ ఉందని శ్రీకాంతన్ తెలిపారు. అవసరమైతే నగరంలో మరింత విస్తరణ చేపడతామని, అలాగే మధ్యస్థాయి మరియు చిన్న నగరాలకు కూడా ఈ నమూనాను విస్తరించే ఆలోచన ఉందన్నారు.

నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా రూపొందించిన ధ్రువీకృత క్లినికల్ నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, ఆన్‌లైన్ శిక్షణ పద్ధతులు, నిర్మిత శిక్షణ ప్యాకేజీల ద్వారా నర్సులు మరియు అనుబంధ ఆరోగ్య నిపుణుల సామర్థ్యాన్ని పెంపొందిస్తామని శ్రీ ఆర్. గోవింద్ హరి తెలిపారు. ఆధునిక శిక్షణ అనుభవ గదులు, ప్రత్యక్ష ప్రాక్టికల్ శిక్షణ శిబిరాలు, అర్హత గల వైద్య శిక్షణ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో శిక్షణ అందిస్తామని చెప్పారు.

దేశవ్యాప్త సహ నైపుణ్య కేంద్రాల దిశగా

ఆసుపత్రుల రోజువారీ కార్యకలాపాలకు ఆటంకం కలగకుండా, ప్రమాణీకృత శిక్షణ వ్యవస్థలతో ఈ కేంద్రం పనిచేస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఆధునిక మౌలిక సదుపాయాలు, శిక్షణ అనుభవ పరికరాలు, అవసరమైన మానికిన్లు, వైద్య పరికరాలు, ముందస్తు డిజిటల్ అభ్యాస పద్ధతులు, ధ్రువీకరణ మార్గాలు, ఫలితాల ఆధారిత మూల్యాంకనాల ద్వారా కొలిచేలా ఉండే శిక్షణ ఫలితాలు సాధ్యమవుతాయని వెల్లడించారు.

భవిష్యత్తులో భారతదేశంలోని ప్రధాన నగరాలన్నింటిలో ఈ సహ నైపుణ్య కేంద్రాల నమూనాను విస్తరించి, దేశవ్యాప్తంగా ఆరోగ్య శిక్షణ కోసం ఒక జాతీయ స్థాయి సహ నైపుణ్య కేంద్రాల జాలాన్ని ఏర్పాటు చేయడమే ఎబెక్‌మెడ్ సంస్థ ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు వెల్లడించారు.

# దేశ సమైక్యత కోసం పోరాడిన ఉక్కుమనిషి ' సర్దార్ వల్లభాయ్ పటేల్ '

## బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: భారతరత్న, ఉక్కుమనిషి 'సర్దార్ వల్లభాయ్' పటేల్ దేశ స్వాతంత్ర్యం , దేశ సమైక్యత కోసం పోరాడిన మహా నీయుడు అని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అన్నారు. సోమవారం సర్దార్ వల్లభాయ్ వర్ధంతి సంద ర్భంగా మల్కాజిగిరి సర్దార్ పటేల్ నగర్ లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనం గా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ భారత దేశా న్ని ఏకతాటిపై తీసుకుని రావడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్ర, చేసిన కృషి మరువ లేనిదని కొనియాడారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీకే మహేష్ ముదిరాజ్, మల్కాజిగిరి డివిజన్ శ్రవణ్ మాట్లాడుతూ అప్పటి నిజాం పాలనలో హైదరాబాద్ ను భారత దేశంలో విలీనం చేసిన ఘనత సర్దార్ వల్లబాయ్ పటేల్ కే దక్కిందన్నారు. ఆ మహ నీయుడుని స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృ ద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి శానిటరీ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు జి. రామకృష్ణ, గౌలీకర్ ఆనంద్, డాక్టర్ నర్సింహ్మా, బీజేపీ జిల్లా కోశాధికారి జీడి బాలచందర్ గౌడ్, సీనియర్ నాయకులు కేశెట్టి రాములు, ధనుంజయ, వాసంశెట్టి శ్రీనివాస్, బక్క నాగ రాజ్, చింతకుంట విఠోభా, కాలనీ వాసులు, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# భారత్‌లోకి అడుగుపెట్టిన ప్రపంచ సౌందర్య బ్రాండ్ లష్ లష్ డాట్ ఇన్ ఆన్‌లైన్ వేదిక ప్రారంభం




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ప్రపంచవ్యాప్తంగా తాజా, చేతితో తయారైన, జంతువులపై పరీక్షలు లేని సౌందర్య ఉత్పత్తులకు ప్రసిద్ధి చెందిన లష్ (లష్) సంస్థ భారత మార్కెట్‌లోకి అధికారికంగా అడుగుపెట్టింది. లష్ డాట్ ఇన్ ఆన్‌లైన్ వేదిక ప్రారంభంతో భారత వినియోగదారులకు నైతికంగా సేకరించిన పదార్థాలతో తయారైన విస్తృత శ్రేణి బ్యూటీ ఉత్పత్తులు అందుబాటులోకి వచ్చాయి. వేగంగా విస్తరిస్తున్న భారత సౌందర్య మార్కెట్‌లోకి లష్ ప్రవేశం వినియోగదారులలో అవగాహనతో కూడిన అందం, పర్యావరణ బాధ్యత పట్ల పెరుగుతున్న ఆసక్తికి నిదర్శనంగా నిలుస్తోంది. భారత్‌లో లష్ కార్యకలాపాలు బెంగళూరు కేంద్రంగా ఉన్న బిల్బెర్రీ బ్రాండ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌తో కుదుర్చుకున్న వ్యూహాత్మక లైసెన్సీ ఒప్పందం ద్వారా ప్రారంభమయ్యాయి. మొదట డైరెక్ట్ టు కన్స్యూమర్ విధానంలో ఆన్‌లైన్ అమ్మకాలపై దృష్టి పెట్టనున్న సంస్థ, రానున్న నెలల్లో దేశంలోని ప్రధాన నగరాల్లో లష్ ప్రత్యేక రిటైల్ స్టోర్లను ప్రారంభించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ భాగస్వామ్యం ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న లష్ అనుభూతిని భారత వినియోగదారులకు స్థానిక అవసరాలకు అనుగుణంగా అందించాలనే లక్ష్యాన్ని సంస్థలు ప్రకటించాయి. లష్ డాట్ ఇన్ ప్రారంభంతో చర్మ సంరక్షణ, జుట్టు సంరక్షణ, స్నానం శరీర సంరక్షణ, సువాసనల విభాగాల్లో అనేక వినూత్న ఉత్పత్తులు అందుబాటులోకి వచ్చాయి. ఫ్రెష్ ఫేస్ మాస్కులు, సాలిడ్ షాంపూ బార్లు, సీజనల్ లిమిటెడ్ ఎడిషన్ ఉత్పత్తులతో పాటు రోజ్ జామ్, గుడ్ కర్మ, హ్యాపీ హిప్పీ వంటి ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన షవర్ జెల్స్, అలాగే ఫెయిర్లీ ట్రేడెడ్ హనీ, డాడీ ఓ, వసాబి షాన్ కుయ్ వంటి జుట్టు సంరక్షణ ఉత్పత్తులు భారత మార్కెట్‌లోకి ప్రవేశించాయి. శీతాకాలంలో ప్రత్యేకంగా ఆదరణ పొందుతున్న ఉత్పత్తులు ఇప్పటికే వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. ప్రతి లష్ ఉత్పత్తి తాజా పదార్థాలు, సురక్షిత సింథటిక్‌లు, బాధ్యతాయుతంగా సేకరించిన ఎసెన్షియల్ ఆయిల్స్‌తో చేతితో తయారు చేయబడడం సంస్థ ప్రత్యేకత. ఉత్పత్తిని ఎవరు తయారు చేశారు, ఏ తేదీన తయారైంది, ఎంతకాలం ఉపయోగించాలి అనే వివరాలు స్పష్టంగా ఉత్పత్తిపై ఉండటం లష్ పారదర్శకతకు నిదర్శనం. 1995లో యునైటెడ్ కింగ్‌డమ్‌లో ప్రారంభమైన లష్ ప్రస్తుతం యాభైకి పైగా దేశాల్లో ఎనిమిది వందల యాభైకు పైగా స్టోర్లతో ప్రపంచవ్యాప్తంగా తన ముద్ర వేసి, స్థిరత్వం, సమానత్వం, సామాజిక బాధ్యతతో కూడిన అందం భావనకు ప్రతీకగా నిలుస్తోంది.

# పాఠకుల ఆదరణే గొప్ప పురస్కారం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :పాఠకుల ఆదరణకు మించిన పురస్కారం ఏది లేదని ప్రముఖ సాహితీవేత్త ఆచార్య బేతవోలు రామబ్రహ్మం అన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో జరిగిన కార్యక్రమంలో రామబ్రహ్మం పరిణతవాణి ప్రసంగం చేశారు. తాను రచించిన ఆధునిక వేమన శతకం, క్రొత్త గోదావరి మొదలైన పద్య కృతులు, పద్య కవితా పరిచయం, వ్యాస గౌతమి, పద్యారామం వంటి విమర్శ గ్రంథాలు, మృచ్ఛకటికం ఉత్తర రామచరితం సంస్కృత నాటక వ్యాఖ్యా గ్రంథాలు, హరివంశం, ఉత్తర రామాయణం, షట్చక్రవర్తి చరిత్ర, వర్ధన రత్నాకరం వంటి పద్య కావ్య వ్యాఖ్యాన రచనలు పాఠకుల ఆదరణ పొందాయని, దేవీ భాగవతం యథాతథా తెలుగు అనువాదం కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం అందుకోవడమే కాకుండా లక్ష కాపీలు అమ్ముడు కావడం గొప్ప సంతృప్తినిచ్చిందని తెలిపారు.

పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ ఆచార్య రామబ్రహ్మం సంస్కృతాంధ్ర భాషా సాహిత్యాలలో విశేషమైన పాండిత్యాన్ని కలిగిన వారిని ప్రశంసించారు. రాష్ట్రపతి ప్రశస్తి పురస్కారాన్ని దక్షిణాది భాషల నుంచి అందుకుని తెలుగు సాహిత్యానికి గొప్ప గౌరవం తీసుకొచ్చారని తెలిపారు.పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య స్వాగతోపన్యాసం చేస్తూ ఆచార్య రామబ్రహ్మం నాగార్జున, తెలుగు, కేంద్రీయ విశ్వవిద్యాలయం వేదికలుగా తెలుగు సాహిత్య బోధన, పరిశోధన, అధ్యయన రంగాలను సుసంపన్నం చేశారని కొనియాడారు.ప్రాచ్యకళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఏ సిల్మానాయక్ సమన్వయకర్తగా వ్యవహరించారు.

# చలికాలంలో 'గరం గరం' ఆహారం: 'సోషల్' లో 'ద ఠండ్ సీజన్ మెనూ' ఆవిష్కరణ

## డిసెంబర్ 18 నుండి జనవరి 18 వరకు ప్రత్యేక వంటకాలు అందుబాటులో

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: చలికాలం ప్రారంభమైన నేపథ్యంలో, ప్రముఖ కేఫ్-బార్ 'సోషియల్ ' ఈ సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని సరికొత్త 'గరం గరం' కంఫర్ట్ ఫుడ్‌తో ముందుకు వచ్చింది. 'ద ఠండ్ సీజన్ మెనూ' పేరుతో ప్రత్యేకంగా రూపొందించిన ఈ వింటర్-ఓన్లీ ఫుడ్ డ్రాప్ డిసెంబర్ 18 నుండి జనవరి 18 వరకు దేశవ్యాప్తంగా అన్ని సోషియల్ ఔట్‌లెట్‌లలో అందుబాటులో ఉంటుంది. మెనూలో ప్రత్యేక ఆకర్షణలు : చలికాలం కోరికలను తీర్చేందుకు రూపొందించిన ఈ మెనూలో పాతకాలపు రుచులు, ఆధునిక వంటకాల సమ్మేళనం ఉంది: వింటర్ మంచ్ ప్లాటర్ : ఇందులో కాంజీ వడ, ఆలూ చాట్, క్రమ్క్ శకర్కందీ చాట్ వంటి సీజనల్ ఫేవరెట్స్, మరియు క్రిస్పీ పీనట్స్ ఉంటాయి. డెజర్ట్ %డ% బేక్స్: ప్లమ్ కేక్ గడ్‌బడ్: ఇండో-ఫ్యూజన్ స్టైల్‌లో ఉండే ఈ బాజీ స్వీట్ డిష్ టేబుల్‌పై ఫ్రెష్‌గా అందించబడుతుంది. టేక్అవే బేక్స్: క్రిస్మస్ గిఫ్టింగ్‌కు అనువుగా, బూజీ ప్లమ్ కేక్, దండీ కేక్, పిస్తా-లా-విస్తా చాకో కుకీస్, కీటో-ఫ్రెండ్లీ పీనట్ బటర్ కుకీస్ వంటి ప్రత్యేక బేక్స్ టేక్అవే మరియు డెలివరీ కోసం అందుబాటులో ఉంచారు.లిక్ కి క్రిస్మస్ టచ్: సోషియల్ యొక్క ప్రసిద్ధ కాక్‌టెయిల్ అయిన లాంగెస్ట్ లాంగ్ ఐలాండ్ ఐస్‌డ్ కాఫీ (ఎల్ఐ ) కి పండుగ హంగులు అద్దారు. దీని ఐకానిక్ రెడ్ జార్‌పై సిగ్నేచర్ గ్రీన్ ఫోమ్ జోడించి, క్రిస్మస్ రెడ్-గ్రీన్ థీమ్‌ను ప్రతిబింబించేలా దీనిని రూపొందించారు. ఈ మెనూ గురించి ఇంప్రెసారియో ఎంటర్‌టైన్‌మెంట్ %డ% హాస్పిటాలిటీ ప్రై. లి. గ్రూప్ ఎగ్జిక్యూటివ్ చెఫ్, షంసుల్ వహీదాన్ మాట్లాడుతూ, "చలికాలంలో ప్రజలు తినే విధానం మారుతుంది. ఈ మెనూ ద్వారా, టేబుల్ వద్దకు రాగానే వెచ్చగా, సుపరిచితంగా అనిపించే వంటకాలపై దృష్టి సారించాం. ఇది నెమ్మదిగా ఆస్వాదించడానికి, మళ్లీ తినడానికి కోరుకునే నిజాయితీగల శీతాకాలపు వంటకం" అని తెలిపారు.



ది మెల్ట్‌డౌన్ ఆఫర్: శీతాకాల ఉల్లాసాన్ని కొనసాగించడానికి, %బాజ%బా% డిసెంబర్ 16 నుండి జనవరి 4 వరకు దేశవ్యాప్తంగా అన్ని ఔట్‌లెట్‌లలో 'మెల్ట్‌డౌన్ చవీనా మెనూ' ఆఫర్‌ను ప్రకటించింది. ఈ ఆఫర్‌లో, చలికాలం ఉష్ణోగ్రతలు తగ్గినట్లే, కొన్ని ప్రముఖ స్పిరిట్స్ మరియు బీర్ల ధరలను తగ్గిస్తారు.



తెలుగు ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, చిత్రపురి సొసైటీ అధ్యక్షులు అనిల్ కుమార్ వల్లభనేని, మణికొండ కౌన్సిలర్ అయిన తన భార్య వల్లభనేని హైమాంజలీ అనిల్ కుమార్, కుమార్తెలు భవ్యశ్రీ, రిత్విక్ శ్రీ భువనగిరి దగ్గర, సద్గురు రమణానంద మహర్షి ఆశ్రమం సందర్శించి 3 అడుగుల బంగారు శివలింగం ని దర్శనం చేసుకున్నారు. జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్

# హైదరాబాద్‌లో తొలి లగ్జరీ మేకప్ స్టూడియో 'ది గుడ్ సైడ్' ప్రారంభం



బంజారాహిల్స్,మేజర్ న్యూస్: హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ఫిల్మ్ ప్రొడ్యూసర్ హన్షితా రెడ్డి స్థాపించిన ప్రీమియమ్ లగ్జరీ మేకప్ స్టూడియో 'ది గుడ్ సైడ్' ఘనంగా ప్రారంభమైంది. సెలబ్రిటీ మేకప్ ఆర్టిస్ట్ హారిక కో-ఫౌండర్‌గా ఉన్న ఈ స్టూడియోను అల్లు స్నేహా రెడ్డి, నిర్మాత దిల్ రాజు తదితర ప్రముఖులు ఆవిష్కరించారు. నేచర్-ఇన్‌స్పైర్డ్ ఇంటీరియర్స్, ప్రత్యేక బ్రైడల్ & VIP సూట్లు, హై-టీ కేఫ్ ఆకర్షణగా నిలిచాయి. మేకప్ నుంచి అడ్వాన్స్‌డ్ సెలూన్, స్పా సేవల వరకు అన్నీ ఒకే చోట అందిస్తూ హైదరాబాద్ బ్యూటీ ఇండస్ట్రీకి కొత్త లగ్జరీ అనుభవాన్ని పరిచయం చేసింది.

# కూకట్‌పల్లి జెడ్‌పిహెచ్‌ఎస్ 50వ బ్యాచ్

- పూర్వ విద్యార్థుల కన్వీనర్‌గా మాధవరం భూపతి రావు -ప్రకటించిన మక్కపాటి చంద్రశేఖర రావు



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: కూకట్ పల్లి జిల్లా పరిషత్ హై స్కూల్(1974 - 75 బ్యాచ్ గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ కన్వీనర్ గా మాధవరం భూపతి రావు నియమితులయ్యారు. పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహించిన సందర్భంగా ఇదే బ్యాచ్ కి చెందిన ప్రముఖ సినీ నిర్మాత మక్కపాటి చంద్రశేఖర్ రావు కన్వీనర్ గా మాధవరం భూపతిరావు పేరును ప్రకటించారు. నిత్యం బిజీగా ఉండే ప్రస్తుత పరిస్థితుల్లో 50 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల సమావేశంలో పురుషులు, మహిళలు హాజరు కావడం ఆనాటి తీపి గుర్తులు గుర్తు గుర్తులుగా కనిపిస్తున్నాయని అన్నారు. తాతా, మనవడు అనే కొత్త కాన్సెప్ట్ తో ప్రజలకు సేవలు అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. మునుముందు విద్యా. ఆరోగ్యం కొరకు మనసయశక్తుల సహకారం అందించాలని దానికొరకు కృషి చేయుటకు ఒక్క నిర్దిష్టమైన ప్రణాళిక సిద్ధం చేసుకుని భవిష్యత్తు కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సింగూరు పాండు, వై. భిక్షపతి, గూడెపు కొండల్ రావు, చౌదరి జనార్ధన్, నిజాంపేట్ జనార్ధన్, తిలోత్తమ, రామరాజ్యం, వడ్డేపల్లి యామిని తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ల పునర్విభజన మార్చండి

-243 నుండి 248 వరకు మార్పులు చేయాలి -జోనల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించిన బిజెపి నేతలు -పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ నరేష్ కొరడాల, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేశవరావు



కూకట్ పల్లి, మేజర్ న్యూస్:శేర్లింగంపల్లి అసెంబ్లీ పరిధిలోని నూతన డివిజన్ల పునర్విభజనలో భాగంగా 243 నుండి 248 హద్దుల మార్పులు, డివిజన్ పేర్లలో మార్పుల గురించి జిహెచ్ఎంసి కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్ కు శేర్లింగంపల్లి అసెంబ్లీ బిజెపి పార్టీ తరపున వీరమల్ల కేశవ రావు బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు ములుగు జిల్లా ఇన్చార్జ్ డాక్టర్ కొరడాల నరేష్ పాల్గొన్నారు. జోనల్ కమిషనర్ మేం చెప్పినవన్నీ సావధానంగా విని సాధ్యమైనంత వరకు చేయడానికి ప్రయత్నిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నరేందర్ రెడ్డి, విజిత్ వర్మ, దుర్గాప్రసాద్, సిహెచ్ వీరయ్య చారి, డివిజన్ అధ్యక్షులు అరుణ్ కుమార్, వంశీధర్ రెడ్డి, సీతారామరాజు, సునీల్ రెడ్డి, వెంకటస్వామి రెడ్డి, రాజు, గోపాల్, వీరు యాదవ్, వేణు, తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.